


APTEL/25/A5250

మన రాజధాని

# రక్షణ

నిజం మా బలం

ఎడిటర్ : నరేంద్ర


గుంటూరు | సంపుటి : 1 | సంచిక : 93 | పేజీలు : 4 | ఆదివారం 5 ఏప్రిల్ 2026 | వెల : 4/-



## మైనారిటీలపై దాడి చేస్తున్న వారితో కేరళ సీఎం విజయన్‌కు సంబంధాలు

- కేరళలోని అలప్పుజలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఎన్నికల ప్రచారం
- ఈ క్రమంలో అధికార ఎల్‌డీఎఫ్, బీజేపీపై తీవ్ర విమర్శలు
- ఈ రెండు పార్టీల మధ్య అవగాహన ఉందని ఆరోపణలు

# రాజధాని పనులపై సీఎం సమీక్ష



### క్యాంప్ కార్యాలయంలో ఉన్నత స్థాయి సమావేశం
### రూ.57,821 కోట్ల విలువైన పనుల పురోగతిపై చర్చ
### వారం, నెల టార్గెట్లతో పనులు పూర్తి చేయాలని ఆదేశం
### రాజధాని నిర్మాణం చరిత్రలో భాగమని నిర్మాణ సంస్థలకు సూచన

**అమరావతి**

అమరావతిలో జరుగుతున్న రాజధాని నిర్మాణ పనుల పురోగతిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు క్యాంప్ కార్యాలయంలో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. సమావేశంలో మంత్రి నారాయణ , సీఆర్డీఏ అధికారులు, నిర్మాణ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. ప్రస్తుతం వివిధ దశల్లో కొనసాగుతున్న రూ.57,821 కోట్ల విలువైన పనులపై ముఖ్యమంత్రి సమగ్రంగా సమీక్షించారు. అమరావతిలో కొనసాగుతున్న రాజధాని నిర్మాణ పనుల పురోగతిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు క్యాంప్ కార్యాలయంలో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. సమావేశంలో మంత్రి ్రా. నారాయణ , సీఆర్డీఏ అధికారులు, ఏడీసీ ప్రతినిధులు, రాజధాని నిర్మాణ పనులు నిర్వహిస్తున్న సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. ప్రస్తుతం అమరావతిలో హౌసింగ్, రోడ్లు, ట్రంక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఎల్పీఎస్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పనులతో పాటు అసెంబ్లీ, హైకోర్టు, సచివాలయం వంటి ఐకానిక్ భవనాల నిర్మాణం జరుగుతున్నట్లు అధికారులు వివరించారు. మొత్తం రూ.57,821 కోట్ల విలువైన పనులు వివిధ దశల్లో కొనసాగుతున్నాయని తెలిపారు. గతంలో నిలిపివేసిన, రద్దు చేసిన పనులకు సంబంధించిన వివాదాలు, సమస్యలను పరిష్కరించి సీఆర్డీఏ తిరిగి పనులు ప్రారంభించినట్లు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. నిర్మాణ వ్యయం పెరగడం వంటి సవాళ్లను అధిగమించి టెండర్ల ప్రక్రియ పూర్తి చేసి పనులను కాంట్రాక్టర్లకు అప్పగించినట్లు చెప్పారు.
ప్రస్తుతం రాజధాని నిర్మాణ పనుల్లో సుమారు 20 వేల మంది కార్మికులు, నిపుణులు పనిచేస్తున్నారని అధికారులు తెలిపారు. ఏ నిర్మాణ సంస్థ ఎంత మేర - మిగతా2లో



# కర్ణాటక సంస్కృతి గొప్పది

### సైనికుల త్యాగాలను ఎప్పటికీ మర్చిపోకూడదు
### మంత్రి నారా లోకేష్

కర్ణాటక సంస్కృతి, సంప్రదాయం గొప్పవని, దేశ సరిహద్దుల్లో ప్రాణాలు అర్పించే సైనికుల త్యాగాలను ఎప్పటికీ మర్చిపోకూడదని ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. కర్ణాటక రాష్ట్రం రాయచూర్ జిల్లా సింధనూరులో ఏర్పాటు చేసిన శ్రీకృష్ణదేవరాయ సైనిక్ స్కూల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని విద్యార్థులను పెద్ద కలలు కనాలని, వాటి సాధన కోసం కృషి చేయాలని సూచించారు.



# పుదుచ్చేరికి రాష్ట్ర హోదా

- పేదలకు ఉచిత విద్యుత్.. విజయ్ హామీల వెల్లువ
- కాంగ్రెస్, బీజేపీలు పుదుచ్చేరికి రాష్ట్ర హోదా కల్పించలేదు
- దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న కుటుంబాలకు ఉచిత విద్యుత్
- ప్రతీ కుటుంబానికి 25లక్షల వైద్య బీమా
- పుదుచ్చేరిలో అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో విజయ్









# కేరళలో వచ్చేది ఎన్‌డీఏ ప్రభుత్వమే

కేరళలో ఎల్‌డీఎఫ్ ప్రభుత్వ నిష్క్రమణకు కౌంట్‌డౌన్ ప్రారంభమైందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఎన్నికల తర్వాత కేరళలో అతిపెద్ద మార్పు జరుగుతుందని, బీజేపీ నేతృత్వంలోని ఎన్‌డీఏ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కేరళ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా పతనంతిట్ట జిల్లాలోని తిరువల్లలో నిర్వహించిన బహిరంగ సభలో ప్రధాని మాట్లాడారు. కేరళ అభివృద్ధికి అవినీతి, మతతత్వం రెండు అతిపెద్ద అవరోధాలని ఈ సందర్భంగా చెప్పారు. శబరి రైలు ప్రాజెక్టును ఎల్‌డీఎఫ్ ప్రభుత్వం ఆలస్యం చేయడంతో తిరువల్ల ప్రజలు తీవ్రంగా నష్టపోయారని ప్రధాని ఆరోపించారు. కేరళకు అపారమైన సామర్థ్యం ఉన్నప్పటికీ, అభివృద్ధి పరుగులో ఇతర రాష్ట్రాల కంటే వెనుకబడి ఉందని పేర్కొన్నారు. ఎల్‌డీఎఫ్, యూడీఎఫ్ ప్రభుత్వాలు సరైన శ్రద్ధ చూపకపోవడం వల్ల కేరళ గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు అధ్వాన్నంగా ఉన్నాయని మోదీ ఆరోపించారు. కేరళలో బీజేపీ డబుల్ ఇంజిన్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే అన్ని అడ్డంకులు తొలగిపోతాయని చెప్పారు. పశ్చిమాసియాలో పరిస్థితిపై కాంగ్రెస్ అనవసర ఆందోళనలు రేకెత్తిస్తోందని ప్రధాని విమర్శించారు. కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వం కంటే ఎన్?డీఏ ప్రభుత్వం కేరళ అభివృద్ధి కోసం ఐదు రెట్లు అధికంగా నిధులు ఖర్చు చేసిందని వివరించారు.



"నేను ఇంతకు ముందు కూడా ఇక్కడికి వచ్చాను. కానీ ఈసారి మార్పు గాలులు మరో దిశలో వీస్తున్నాయి. కేరళ ప్రజల మూడ్ మారినట్టు కనిపిస్తోంది. కేరళలో అతిపెద్ద మార్పు జరగబోతోంది. ఏప్రిల్ 9న పోలింగ్ జరుగుతుంది. మే 4న దశాబ్దాల దుష్పరిపాలన అంతం కానుంది. ఎల్డీఎఫ్ ప్రభుత్వ నిష్క్రమణకు కౌంట్‌డౌన్ ప్రారంభమైంది. కేరళలో మొదటిసారిగా బీజేపీ-ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి రాబోతోంది."

**కాంగ్రెస్ రెచ్చగొట్టే వ్యాఖ్యలతో- కేరళ ప్రజల ప్రాణాలకు ముప్పు**

తనను రాజకీయంగా దెబ్బతీయడం కోసం, పశ్చిమాసియా దేశాలతో భారత్?కు ఉన్న సంబంధాలను చెడగొట్టేలా కాంగ్రెస్ రెచ్చగొట్టే వ్యాఖ్యల చేస్తోందని ప్రధాని మోదీ ఆరోపించారు. కాంగ్రెస్, దాని మిత్రపక్షాలకు కేవలం ఎన్నికల్లో గెలవడం తప్ప మరో ధ్యాస ఉందని విమర్శించారు. "నేను ఒక విషయాన్ని స్పష్టంగా చెప్పాలని అనుకుంటున్నాను. ఎన్నికలు వస్తుంటాయి, పోతుంటాయి. కానీ భారతీయుల రక్షణ, ముఖ్యంగా పశ్చిమాసియాలో ఉన్న కేరళ ప్రజల భద్రత మా ప్రథమ ప్రాధాన్యత. వారిని రక్షించే బాధ్యతను నేను తీసుకుంటాను" అని ఎన్?డీఏ ర్యాలీలో ఆయన పేర్కొన్నారు. "గల్ఫ్ దేశాల్లో నివసిస్తున్న లక్షలాది మంది కేరళ ప్రజలతోపాటు, యుద్ధం కారణంగా ఇరాన్ సహా ఇతర ప్రాంతాల్లో చిక్కుకుపోయిన గోవా, తమిళనాడు సహా ఇతర రాష్ట్రాల మత్స్యకారుల గురించి కూడా మోదీ ప్రస్తావించారు. మేము వారందరినీ సురక్షితంగా తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నాం. కానీ కాంగ్రెస్? పార్టీకి దీని గురించి పట్టదు. పశ్చిమాసియా దేశాలతో భారత సంబంధాలు దెబ్బతీసేలా, అనవసర భయాందోళనలను సృష్టించేలా కాంగ్రెస్ ప్రకటనలు చేస్తోంది. ఇదంతా కేవలం నాపై రాజకీయ దాడులు చేయడానికే. వారికి కేవలం రాజకీయం, అధికారం మీదే కాంక్ష ఉంది. భారత ప్రజల పట్ల వారికి ఎలాంటి పట్టింపు లేదు. వాళ్లు కేరళ ప్రజల నమ్మకాన్ని వమ్ము చేశారు. దీనికి వాళ్లు కేరళ ప్రజలకు, దేశానికి క్షమాపణ చెప్పాలి" అని మోదీ పేర్కొన్నారు.

ఇంతకుముందు వయనాడ్ ఎంపీ ప్రియాంక గాంధీ, ప్రధాని మోదీని ఉద్దేశిస్తూ ఆయన పిరికివాడు అని విమర్శించారు. తనను తాను రక్షించుకునేందుకు ఆయన అమెరికా, ఇజ్రాయెల్ ముందు తలవంచారని ఆరోపించారు. ఈ నేపథ్యంలోనే మోదీ కాంగ్రెస్?పై విరుచుకుపడ్డారు. "లక్షలాది మంది కేరళవాసులు పశ్చిమాసియాలో పనిచేస్తున్నారు. అయినా కాంగ్రెస్ నేతలు బాధ్యతారాహిత్యంగా ప్రకటనలు చేస్తూ, వారి భద్రతను ప్రమాదంలో పడేస్తున్నారు. పశ్చిమాసియాలో నివసిస్తున్న భారతీయులను ప్రమాదంలోకి నెట్టే వ్యాఖ్యలు చేయవద్దని నేను కాంగ్రెస్? నేతలను కోరుతున్నాను. గల్ఫ్ దేశాలతో మా ప్రభుత్వానికి ఉన్న బలమైన సంబంధాలే ఈ కష్టకాలంలో మన ప్రజలను రక్షించడానికి సహాయపడుతున్నాయి" అని అన్నారు.

## పుదుచ్చేరికి రాష్ట్ర హోదా



పుదుచ్చేరికి పూర్తి స్థాయి రాష్ట్ర హోదాను సాధించడానికి నూటికి నూరు శాతం కృషి చేస్తామని టీవీకే అధినేత విజయ్ హామీ ఇచ్చారు. కేంద్రంలో దశాబ్దాలుగా అధికారంలో ఉన్నప్పటికీ, కాంగ్రెస్, బీజేపీలు పుదుచ్చేరికి రాష్ట్ర హోదా కల్పించలేదని విజయ్ గుర్తు చేశారు. పుదుచ్చేరిలో అసెంబ్లీ ఎన్నికల ప్రచారం నిర్వహించిన విజయ్, డీఎంకే-కాంగ్రెస్ కూటమిపై విమర్శలు గుప్పించారు. తమిళనాడు మాదిరిగానే పుదుచ్చేరిలోనూ అది ఒక గందరగోళ కూటమిగా మారిందంటూ ఎద్దేవా చేశారు. టీవీకే అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లో పుదుచ్చేరిలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామని విజయ్ వాగ్దానం చేశారు. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న ప్రతీ కుటుంబానికి నెలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తామని హామీ ఇచ్చారు. ప్రతీ కుటుంబానికి 25లక్షల ఆరోగ్య బీమా కల్పిస్తామని వివరించారు. పుదుచ్చేరి యూనివర్సిటీ ఆఫ్ అప్లైడ్ సైన్సెస్ అండ్ ఆర్ట్స్‌ను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.

## ఇరాన్‌తో చెల్లింపు సమస్యలేవీ లేవు



ముడి చమురు దిగుమతుల విషయంలో ఇరాన్‌తో ఎలాంటి చెల్లింపు సమస్యలూ లేవని భారత పెట్రోలియం, సహజ వాయువు శాఖ స్పష్టం చేసింది. భారతీయ చమురు శుద్ధి కర్మాగారాలు (రిఫైనరీలు) ఇరాన్ సహా విదేశీ సప్లయర్ల నుంచి నిరంతరాయంగా ముడి చమురును కొంటున్నాయని వెల్లడించింది. రాబోయే కొన్ని నెలల అవసరాలకు సరిపడా ముడి చమురు సప్లైలను భారత్ ఇప్పటికే నిర్ధరించుకుందని తెలిపింది. ఈమేరకు పెట్రోలియం, సహజ వాయువు శాఖ శనివారం ఒక ట్వీట్ చేసింది. ఇరాన్‌తో భారత్‌కు చెల్లింపు సమస్యలు తలెత్తాయంటూ జరుగుతున్న ప్రచారం పూర్తిగా అబద్ధమని స్పష్టం చేసింది.

**చెల్లింపు సమస్య వల్లే నౌక దారి మళ్లించారనే వార్త అవాస్తవం**

ఇరాన్ చమురుతో భారత్‌లోని వాదినార్ (గుజరాత్) వైపు వస్తున్న ట్యాంకరును, మార్గం మధ్యలోనే చైనాకు దారి మళ్లించినట్టుగా జరుగుతున్న ప్రచారాన్ని భారత పెట్రోలియం శాఖ ఖండించింది. భారత్‌కు వచ్చిన చమురు ట్యాంకర్ మరో దేశానికి (చైనాకు) డైవర్ట్ చేయడం గత ఏడేళ్లలో ఇదే తొలిసారి అని, చెల్లింపు సమస్య వల్లే ఈవిధంగా జరిగిందనే ప్రచారం పూర్తి అవాస్తవమని తేల్చి చెప్పింది. వాణిజ్యపరమైన ప్రయోజనం, నిర్వహణపరమైన సౌలభ్యం ప్రాతిపదికన చమురు పరిశ్రమలు అనుసరించే ప్రమాణాలను పట్టించుకోకుండా ఈ ప్రచారం చేశారని భారత్ విమర్శించింది. ఇరాన్‌కు చెల్లింపులు చేసే విషయంలో ప్రభుత్వానికి ఎలాంటి అవాంతరాలూ లేవని పేర్కొంది.

**చమురు నౌకల గమ్యస్థానాల్లో మార్పులు సర్వసాధారణం**

"ఇరాన్ సహా 40కిపైగా దేశాల నుంచి భారత్ ముడి చమురును కొనుగోలు చేస్తోంది. భారత్‌లోని రిఫైనరీలు వాణిజ్య అంశాలను ప్రాతిపదికగా తీసుకొని పూర్తి సౌలభ్యంతో విదేశాల నుంచి చమురును కొంటున్నాయి. చమురు నౌకల గమ్యస్థానాల్లో మార్పులు జరగడం అనేది సర్వసాధారణ విషయం. నిర్వహణపరమైన, వాణిజ్యపరమైన కారణాలతో కొన్నిసార్లు చమురు నౌకల బిల్ ఆఫ్ లేడింగ్‌లో తాత్కాలిక పోర్టుల వివరాలను పొందుపరుస్తారు. అయితే వాణిజ్య ప్రయోజనం, నిర్వహణ సౌలభ్యాలను బట్టి ఆయా నౌకలను మార్గంమధ్యలోనే మరోచోటుకు మళ్లిస్తుంటారు. ముడి చమురు వాణిజ్యం ఎలా జరుగుతుందనే అంశాన్ని పక్కన పెట్టి ఓ చమురు నౌకపై వదంతులను వ్యాప్తి చేశారు. ఇరాన్ నుంచి 44వేల టన్నుల ఎల్‌పీజీతో సీ బర్డ్ నౌక ఏప్రిల్ 2న మంగళూరుకు చేరుకుంది. ప్రస్తుతం దాని నుంచి ఎల్‌పీజీని డిశ్చార్జ్ చేసే ప్రక్రియ జరుగుతోంది" అని భారత పెట్రోలియం, సహజ వాయువు శాఖ వెల్లడించింది.

**2019లో బంద్ : మళ్లీ ఇప్పుడు ఓపెన్**

వాస్తవానికి భారత్, ఇరాన్‌ల చమురు వాణిజ్యానికి దశాబ్దాల చరిత్ర ఉంది. ఇరాన్ లైట్ క్రూడ్, ఇరాన్ హెవీ క్రూడ్ రకాల ముడి చమురును భారత్ ఎక్కువగా కొనుగోలుచేసేది. ఒకానొక దశలో భారతదేశ చమురు దిగుమతుల్లో ఇరాన్ వాటా 11.5 శాతం దాకా ఉండేది. 2018 నాటికి ఇరాన్ నుంచి ప్రతిరోజు 5.18 లక్షల బ్యారెళ్ల ముడి చమురును భారత్ కొనుగోలు చేసేది. కానీ 2018లో ఇరాన్‌పై అమెరికా కఠిన ఆంక్షలు అమల్లోకి వచ్చాక పరిస్థితులు మారాయి. 2019 మే నుంచి చమురు కోసం ఇరాన్‌కు భారత రిఫైనరీల ఆర్డర్లు ఆగిపోయాయి. దీంతో 2019 జనవరి- మే నాటికి ఇరాన్ నుంచి భారత్‌కు చమురు సప్లై ప్రతిరోజు 2.68 లక్షల బ్యారెళ్లకు తగ్గిపోయింది.

ఇరాన్‌కు బదులుగా పశ్చిమాసియాలోని గల్ఫ్ దేశాలు, అమెరికాకు చమురు ఆర్డర్లను భారత రిఫైనరీలు పెంచాయి. 2026 ఫిబ్రవరి 28న ఇరాన్, అమెరికా- ఇజ్రాయెల్ యుద్ధం మొదలయ్యాక యావత్ ప్రపంచంలో ఇంధన సంక్షోభం మొదలైంది. దీంతో గత నెలలోనే ఇరాన్ చమురుపై ఆంక్షలను అమెరికా తాత్కాలికంగా(30 రోజులు) ఎత్తేసింది. 2026 ఏప్రిల్ 19 వరకు ఇరాన్ నుంచి చమురు కొనే దేశాలపై ఎలాంటి ఆంక్షలూ ఉండవు. అందుకే ఇప్పుడు ఇరాన్ చమురునూ భారత రిఫైనరీలు కొంటున్నాయి. ఇరాన్ నుంచి 6 లక్షల బ్యారెళ్ల ముడిచమురుతో గుజరాత్‌లోని వదినార్‌కు బయలుదేరిన చైనా నౌక పింగ్ షున్‌ను మార్గం మధ్యలోనే చైనాకు డైవర్ట్ చేశారనే ప్రచారం జరిగింది. ఈ ప్రచారాన్ని భారత సర్కారు ఖండించింది.

# 'ధర్మదామ్'లో ఎన్నికల హీట్

కేరళం అసెంబ్లీ ఎన్నికల వేళ అందరి దృష్టి 'ధర్మదామ్' నియోజకవర్గంపైనే నెలకొంది. రాష్ట్ర ముఖ్యమంత్రి పినరయి విజయన్ మూడోసారి ఇక్కడి నుంచి పోటీలో ఉండడమే ఇందుకు ప్రధాన కారణం. గతంలో 2016, 2021లో ఈ స్థానంలో పోటీ చేసి గెలిచిన ఆయన మూడోసారి విజయ ఢంకా మోగించి నయా చరిత్ర సృష్టించాలని భావిస్తున్నారు. ఈ క్రమంలో ధర్మదామ్ విశేషం ఏంటి? విజయన్ ప్రత్యర్థులెవరు? ఎవరి అవకాశాలు ఎలా ఉన్నాయో చూద్దాం!

**వామపక్షాల కంచుకోట!**

2008లో ధర్మదామ్ అసెంబ్లీ? నియోజకవర్గం ఏర్పడింది. ఇది కేరళలోని కన్నూర్ జిల్లాలో ఉంది. ఈ నియోజరవర్గంలో ఎనిమిది పంచాయతీలు ఉన్నాయి. 2011లో ఈ స్థానానికి తొలిసారి ఎన్నికలు జరగ్గా, అప్పుడు ఎల్‌డీఎఫ్ (లెఫ్ట్ డెమొక్రటిక్ ఫ్రంట్) అభ్యర్థి కేకే నారాయణన్ గెలుపొందారు. అప్పటి నుంచి ధర్మదామ్‌కు మూడుసార్లు ఎన్నికలు జరగ్గా మూడుసార్లు కూడా లెఫ్ట్ పార్టీనే విజయం సాధించింది. యూడీఎఫ్ (యునైటెడ్ డెమొక్రటిక్ ఫ్రంట్) ఇక్కడ ఒక్కసారి కూడా నెగ్గలేకపోయింది. అలా గత 15ఏళ్లుగా ఈ నియోజకవర్గం? లెఫ్ట్ వింగ్?? పార్టీలకు కంచుకోటగా నిలుస్తోంది.

**హ్యాట్రిక్‌పై గురి!**

2016లో విజయన్ ఈ స్థానంలో ఎల్?డీఎఫ్? తరఫున తొలిసారి పోటీ చేశారు. అప్పుడు ?తన ప్రత్యర్థి మంబారమ్ దివాకరణ్ (కాంగ్రెస్)పై 36 వేలకు పైచిలుకు ఓట్ల మెజార్టీ సాధించి ముఖ్యమంత్రి పీఠంపై కూర్చున్నారు. ఇక రెండోసారి 2021లో పోటీ చేసిన విజయన్ బంపర్ మెజార్టీలో జయకేతనం ఎగురవేశారు. ఈసారి సీ రఘునాథ్ (కాంగ్రెస్)పై 50వేలకుపై మెజార్టీతో నెగ్గారు. ఇప్పుడు మరోసారి ఇక్కడ్నుంచే పోటీలో నిలిచిన ఆయన హ్యాట్రిక్?పై కన్నేశారు.

**సానుకూల అంశాలు**

ఈ నియోజకవర్గం లెఫ్ట్ పార్టీలకు కంచుకోటగా ఉండడం ఎల్‌డీఎఫ్‌కు సానుకూలాంశం. అలాగే గత చరిత్ర వామపక్షాలకు అనుకూలంగా ఉండడం, విజయన్ స్వయంగా సీఎం అభ్యర్థి కావడం కూడా కలిసొచ్చేదే. ఇక గత పదేళ్లలో తమ ప్రభుత్వం చేసిన సంక్షేమం, ఇప్పుడు కొత్తగా



మేనిఫెస్టోలో ప్రకటించిన అంశాలే ప్రధానంగా అధికార ఎల్‌డీఎఫ్ ముందుకెళ్తోంది. ఇక దేశంలో సీపీఐ (మార్క్సిస్ట్)లో అత్యంత ప్రభావితమైన నాయకులలో ఒకరిగా పేరున్న విజయన్ పనితీరుకు ఈ నియోజకవర్గం ఫలితాన్ని ఒక కొలమానంగా రాజకీయ విశ్లేషకులు చూస్తున్నారు!

**ప్రత్యర్థుల ఆశలు!**

సీఎం విజయన్?ను ఢీ కొట్టేందుకు కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ నుంచి వీపీ అబ్దుల్ రషీద్ బరిలో నిలిచారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటింగ్, స్థానికంగా ఉన్న సమస్యలు, యువత నిరుద్యోగం అనే అంశాలపై ఆశలు పెట్టుకుంది. మరోవైపు, బీజేపీ నేతృత్వంలోని ఎన్‌లడీఏ కే రంజిత్‌ను తమ అభ్యర్థిగా ఖరారు చేసింది. డబుల్ ఇంజిన్ సర్కార్ అనే నినాదాన్ని ఎన్‌డీఏ ముందుకు తీసుకువెళ్తోంది.

అయితే ధర్మదామ్ అనగానే ఎల్‌డీఎఫ్- యూడీఎఫ్? మధ్య పోటీనే ఉండేది. కానీ ఈసారి బీజేపీ రేస్?లోకి దూసుకొచ్చింది. ఇటీవల తిరువనంతపురం కార్పొరేషన్ ఎన్నికల్లో నెగ్గడం, 2024 లోక్?సభ ఎన్నికల్లో ఎన్?డీఏ తొలిసారి ఎంపీ సీటు కైవసం చేసుకోవడంతో బీజేబీ కూడా ఈ స్థానంపై ఆశలు పెట్టుకుంది. ఆ పార్టీ వరుసగా మూడు ఎన్నికల్లో ఓటు శాతం పెంచుకుంటూ వస్తోంది. ఈసారి ఎలాగైనా నెగ్గాలని పట్టుదలతో ఉంది. ఇందుకోసం జాతీయ స్థాయి నాయకులు ఇప్పటికే ప్రచారంలో పాల్గొంటున్నారు.

ఇక ఈసారి ఎలాగైనా ఎల్‌డీఎఫ్‌ను దెబ్బ కొట్టి ధర్మదామ్?లో తమకూ స్థానం ఉందని చూపించాలని యూడీఎఫ్ ఆచితూచి అడుగులు వేస్తోంది. ఈ పరిణామాలు చూస్తుంటే, గతంలో కంటే పోటీ ఇప్పుడు భిన్నంగా ఉండనుందని అర్థమవుతోంది. ఇక్కడి నుంచి విజయన్ రెండుసార్లు ఈజీగా నెగ్గినప్పటికీ ఈసారి ఈసారి త్రిముఖ పోటీ ఉందనడంలో సందేహం లేదు. శబరిమల బంగారం అంశం, మైనారిటీల ఓటు బ్యాంక్ కీలకం కానుంది.

**మరిన్ని విశేషాలు**


ఈ నియోజకవర్గంలో శాంతియుతంగా పోలింగ్ ప్రక్రియను నిర్వహించేందుకు ఎన్నికల సంఘం పటిష్ఠ ఏర్పాట్లు చేస్తోంది. ఈసీ ప్రకారం, ఈ నియోజకవర్గంలో మొత్తం 1,84,844 ఓటర్లు ఉన్నారు. ఇందులో అత్యధికంగా మహిళలు 99,179 మంది ఉండగా, పురుషులు 85,665 ఉన్నారు. 140 సీట్లు ఉన్న కేరళంలో ఈనెల 9న ఎన్నికలు జరగనున్నాయి. మే 4న ఫలితాలు వెల్లడి కానున్నాయి.

# మైనారిటీలపై దాడి చేస్తున్న వారితో కేరళ సీఎం విజయన్‌కు సంబంధాలు

దేశంలోని ఇతర ప్రాంతాలలో మైనారిటీలపై దాడి చేసే వ్యక్తులతో కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్‌కు సంబంధాలున్నాయని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. తన ఎన్నికల ప్రచారంలో శబరిమల అంశం గురించి ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడలేదని విమర్శించారు. బీజేపీ-ఎల్‌డీఎఫ్ మధ్య పొత్తు ఉందని అన్నారు. కేరళ అసెంబ్లీ ఎన్నికల తర్వాత ఎల్‌డీఎఫ్‌లో ఎవరూ ఉండరని పేర్కొన్నారు. సీపీఎం పార్టీ తన ప్రధాన సిద్ధాంతంపై రాజీ పడుతోందని విమర్శించారు. కేరళలోని అలప్పుజలో జరిగిన బహిరంగ సభలో ఈ మేరకు ఎల్‌డీఎఫ్, బీజేపీపై రాహుల్ మండిపడ్డారు.

**మేము విభేదించే భావజాలానికి అండగా లెఫ్ట్ ఫ్రంట్**

అలాగే తనతో వేదిక పంచుకున్న మాజీ సిపీఎం నాయకుడు జి. సుధాకరన్ గురించి రాహుల్ గాంధీ ప్రస్తావించారు. "ఈ వేదికపై ఒక మాజీ సీనియర్ వామపక్ష నాయకుడు (సుధాకరన్‌ను ఉద్దేశించి) ఉన్నారు. ఆయన ఇక్కడ కూర్చోవడానికి ఒక కారణం ఉంది. ఆయన ఆలోచనలు అకస్మాత్తుగా మారిపోలేదు. ఒక రాజకీయ పార్టీలో చాలా ఏళ్లు పనిచేశారు. సుధాకరన్ అవకాశవాదంతో ఇక్కడికి కాలేదు. ఎల్‌డీఎఫ్‌లో ఏదో మార్పు జరగడం వల్లే ఇక్కడ ఉన్నారు. ఎల్‌డీఎఫ్ చాలా ఏళ్లుగా మాకు ప్రత్యర్థిగా ఉంది. మేము వారితో పోరాడాం. ఇకపైనా పోరాడుతూనే ఉంటాం. కానీ చాలా ఏళ్లుగా మేము విభేదించే కొన్ని భావజాలాలకు వారు అండగా నిలబడ్డారు. " అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు.



**'బీజేపీ, ఆర్ఎస్ఎస్, సీపీఎం మధ్య ఉన్న బంధం ప్రజలకు తెలుసు'**

ఎల్‌డీఎఫ్‌ను ఒక అదృశ్య హస్తం (బీజేపీ, మోదీని ఉద్దేశించి) నడిపిస్తోందని, అదే సీపీఎంలోని నాయకులను, కార్యకర్తలను కలవరపెడుతోందని రాహుల్ గాంధీ ఆరోపించారు. ఆ అదృశ్య హస్తం మతతత్వమైనదని విమర్శించారు. భారత రాజ్యాంగాన్ని అంగీకరించదన్నారు. ప్రజలను విభజిస్తుందని, ద్వేషాన్ని వ్యాపింపజేస్తుందని తెలిపారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్, సీపీఎంల మధ్య ఉన్న సంబంధం కేరళలోని ప్రతి ఒక్కరికి తెలుసని అన్నారు. "లెఫ్ట్ ఫ్రంట్‌లోని చాలా మంది నాయకులు అవకాశవాదులు. కొంతమంది అవకాశవాద నాయకులు అధికారంలోకి రావడానికి ఏదైనా చేస్తారు. వారికి బీజేపీ, ఆర్ఎస్ఎస్‌ల నుంచి సహాయం అందినా పట్టించుకోరు. మరోవైపు, కొంతమంది ఎల్‌డీఎఫ్ కార్యకర్తలు సిద్ధాంతం కోసం ఎన్నో ఏళ్లుగా పనిచేస్తున్నారు. వారు ద్రోహానికి, నిరాశకు, బాధకు గురయ్యారు. తమ పార్టీలో జరుగుతున్న పరిణామాల పట్ల చాలా కలత చెందుతున్నారు." అని రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు.

**మోదీపై రాహుల్ ఫైర్**

ప్రధాని నరేంద్ర మోదీపైనా రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు గుప్పించారు. మోదీ తనపైనా, కాంగ్రెస్‌పైనా నిరంతరం మాటల దాడి చేస్తారని అన్నారు. అయితే, ఎల్‌డీఎఫ్ ప్రభుత్వాన్ని ఎందుకు లక్ష్యంగా చేసుకోలేదని ప్రశ్నించారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లకు వ్యతిరేకంగా తాను చేసిన పోరాటాన్ని ఈ సందర్భంగా రాహుల్ గుర్తుచేసుకున్నారు. తనపై 38 కేసులు నమోదైనప్పటికీ తాను కేంద్ర ప్రభుత్వం ముందు ఎన్నడూ వెనకడుగు వేయలేదని తెలిపారు. "నేను బీజేపీ, ఆర్ఎస్ఎస్‌తో పోరాడుతాను. నాపై 38 కేసులు ఉన్నాయి. కేంద్రం నా ఇంటిని లాక్కుంది. నేను బెయిల్‌పై బయట ఉన్నాను. వారు నన్ను 55 గంటల పాటు విచారించారు. కానీ నేను ఎప్పుడూ కేంద్రంపై పోరాడడంలో వెనకడుగు వేయలేదు. ప్రధాని నరేంద్ర మోదీ ప్రతిసారీ కాంగ్రెస్‌పై దాడి చేస్తారు. ఆయన కేరళ సీఎం విజయన్‌పై, ఆయన కుటుంబం ఎందుకు దాడి చేయరు?. మోదీ తన ప్రతి ప్రసంగంలో దేవుడు, మతం, దేవాలయాల గురించి మాట్లాడతారు. కానీ ఆయన కేరళకు వచ్చినప్పుడు ఎల్‌డీఎఫ్‌కు సహాయం చేయాలనే ఉద్దేశంతో అవన్నీ మర్చిపోతారు. నిజం ఏమిటంటే జాతీయ స్థాయిలో ఎల్‌డీఎఫ్ తనను ఎప్పటికీ సవాలు చేయదని మోదీకి తెలుసు. శబరిమల బంగారు దొంగతనం కేసు గురించి మోదీ ఎందుకు మాట్లాడలేదు" అని రాహుల్ పేర్కొన్నారు.

**డ్రగ్స్ రాజధానిగా కేరళ : రాహుల్ గాంధీ**

దేశంలోని వివిధ ప్రాంతాల్లో మైనారిటీలు విస్తృతంగా దాడులను ఎదుర్కొంటున్నారని రాహుల్ గాంధీ ఆరోపించారు. కేరళకు చెందిన ఇద్దరు సన్యాసినులపై ఛత్తీస్‌గఢ్‌లో దాడి జరిగిందన్నారు. మణిపుర్‌లో చర్చిలను తగలబెట్టారని, ఈ పనులు చేస్తున్న వారితో ముఖ్యమంత్రి విజయన్‌కు సంబంధం ఉందని విమర్శించారు. ప్రధాని మోదీ, విజయన్ ఇద్దరూ చాలా కాలం అధికారంలో ఉన్న తర్వాత అహంకారులుగా మారారని, ప్రజలకు దూరమయ్యారని దుయ్యబట్టారు. కేరళ డ్రగ్స్ రాజధానిగా మారిందని, రాష్ట్రంలోని 75 శాతం వరి రైతులు అప్పుల్లో ఉన్నారని మండిపడ్డారు. ఈ ప్రాంతంలో ఒక కీలకమైన కొబ్బరి పీచు పరిశ్రమ నాశనమైందని, దాదాపు 1.3 లక్షల మంది కార్మికులకు పని లేదన్నారు.

**'ట్రంప్ ఆదేశాల మేరకే మోదీ పనిచేస్తారు'**

అమెరికాతో భారత్ చేసుకున్న వాణిజ్య ఒప్పందాన్ని కూడా రాహుల్ ప్రస్తావించారు. ఈ డీల్ దేశంలోని చిన్న రైతులపై తీవ్ర ప్రభావం చూపుతుందని ఆరోపించారు. పశ్చిమాసియా యుద్ధం వల్ల దేశంలో ఇంధన, గ్యాస్ కొరత ఏర్పడవచ్చని అన్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అనుమతి లేకుండా భారత్ ఏ దేశం నుంచీ చమురు కొనలేదని ఎద్దేవా చేశారు. చమురు, గ్యాస్ ఎక్కడ కొనాలో చెప్పడానికి అసలు డొనాల్డ్ ట్రంప్ ఎవరని ప్రశ్నించారు. దేశ డేటాను అమెరికాకు అప్పగించారని, దేశీయ ప్రయోజనాలకు హాని కలిగించే విధంగా వ్యవసాయ రంగాన్ని సరళీకరించారని మోదీ సర్కార్‌పై మండిపడ్డారు. ప్రధాని మోదీ ట్రంప్ ఆదేశాల మేరకే పనిచేస్తారని, రాబోయే నెలల్లో పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు భారీగా పెరుగుతాయని అన్నారు..

రక్షణ
ఆదివారం 5
ఏప్రిల్ 2026

# విధ్వంసమే జగన్‌కు తెలుసు!

రామమందిరం, ఇఅఅ, వక్ఫ్ బిల్లు సవరణ, మతమార్పిడి వ్యతిరేక చట్టాలు వంటి అనేక అంశాలపై రాజకీయ పార్టీల మధ్య విభేదాలు వచ్చినా ఎక్కడా ఏకాభిప్రాయం రాలేదని అన్నారు. అయితే అమరావతి చట్టబద్ధత విషయంలో దేశంలోని 50కి పైగా రాజకీయ పార్టీలు మద్దతు తెలపగా కేవలం వైసీపీ మాత్రమే వ్యతిరేకించి పార్లమెంట్‌లో వాకౌట్ చేసిందని విమర్శించారు. తెలుగు జాతి రాజధాని అమరావతిపై జగన్మోహన్ రెడ్డికి ఉన్న కక్ష చరిత్ర చూస్తే అర్థమవుతుందని, చంద్రబాబు ఎప్పుడూ ఏకపక్ష నిర్ణయాలు తీసుకోకుండా 5 కోట్ల మంది ఆంధ్రుల అభివద్ధినే దష్టిలో పెట్టుకుని నిర్ణయాలు తీసుకున్నారని చెప్పారు. 2014లో రాష్ట్ర విభజన సమయంలో కూడా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు నష్టం జరగకుండా చివరి నిమిషం వరకు పోరాడిన నాయకుడు చంద్రబాబేనని గుర్తుచేసి, అడ్డగోలుగా రాష్ట్రాన్ని విడదీసి ఆంధ్రప్రదేశ్‌కు రాజధాని లేకుండా చేశారని విమర్శించారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే ప్రాంతాలు, వర్గాల మధ్య విభేదాలు రాకుండా అన్ని రాజకీయ పార్టీలను ఒక తాటిపైకి తీసుకొచ్చి, హైదరాబాద్‌లో 13 గంటల పాటు ఎమ్మెల్యేలతో చర్చలు జరిపి అందరి అభిప్రాయంతోనే అమరావతిని రాజధానిగా ప్రకటించారని తెలిపారు. ఆ సమయంలో వైసీపీ కూడా అమరావతికి సంపూర్ణ మద్దతు తెలిపిందని, "ఇక్కడే ఇల్లు కట్టుకుంటాను, రాజధానిని మార్చను" అన్న జగన్ అధికారంలోకి వచ్చాక మాట మార్చి అమరావతిని శ్మశానం, ఎడారి అంటూ



దూషించారని, ఒక జాతి, కులంపై నీచ వ్యాఖ్యలు చేయించారని మండిపడ్డారు. అమరావతిలో అవినీతి జరిగిందని ఆరోపించినా ఒక్కటి కూడా నిరూపించలేకపోయారని అన్నారు. మూడు రాజధానుల పేరుతో రాయలసీమ, కోస్తాంధ్ర, ఉత్తరాంధ్ర ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టారని, విశ్వసనీయత గురించి మాట్లాడే నైతిక హక్కు జగన్‌కు లేదని, రాజధాని విషయంలో తొమ్మిది సార్లు మాట మార్చారని విమర్శించారు. ప్రజల ఆనందాన్ని చెడగొట్టేందుకు "మావిగన్" అనే కొత్త నాటకంతో డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని, జగన్‌కు వైసీపీలోనే మద్దతు లేదని, ప్రజలు ప్రశ్నిస్తే రాజకీయాల్లో ఉండలేరని హెచ్చరించారు. అమరావతి తెలుగు ప్రజల భవిష్యత్తు అని స్పష్టం చేసిన అచ్చెన్నాయుడు, అమరావతిని ఆర్థిక శక్తిగా మార్చి అన్ని ప్రాంతాలను సమానంగా అభివద్ధి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రులు బీసీ జనార్ధన్ రెడ్డి, అనగాని సత్యప్రసాద్ పాల్గొన్నారు.

# జీవితంలో ఓటమి సహజం ఆత్మహత్యలు పరిష్కారం కాదు

"ఎన్నికలకు ముందు ఏ తప్పూ చేయని మా పెద్దాయన (చంద్రబాబు)ను అక్రమంగా జైలులో పెట్టారు. ఏ తప్పూ చేయకుండా జైలులో పెట్టినందుకు నేను తీవ్రంగా బాధపడ్డాను. కానీ, ఆ క్లిష్ట సమయంలో ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజలంతా మా కుటుంబానికి అండగా నిలబడ్డారు. నాడు అండగా నిలిచిన ప్రతి ఒక్కరికీ జీవితాంతం రుణపడి ఉంటాను" అని ఏపీ విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ ఉద్వేగంగా అన్నారు. కర్ణాటకలోని రాయచూర్ జిల్లా సింధనూరులో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా తన తండ్రి అరెస్టు నాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. సమాజంలో నైతిక విలువల ఆవశ్యకత గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.



**కర్ణాటకలో ఘన స్వాగతం**

మంత్రి నారా లోకేశ్ ఉదయం కర్ణాటకలోని సింధనూరుకు చేరుకున్నారు. స్థానిక తెలుగు యువత ఆయనకు ఘన స్వాగతం పలికింది. భారీ గజమాలతో లోకేశ్‌ను సత్కరించారు. యువగళం జెండాలు చేతబూని 'జై లోకేశ్' అంటూ నినాదాలు చేశారు. సింధనూరులోని ఎంజీ సర్కిల్ నుంచి గంగావతి రోడ్డు వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో కేంద్ర మంత్రులు హెచ్.డీ కుమారస్వామి, సంజయ్ సేథ్ పాల్గొన్నారు. ఉత్సాహంగా సాగిన ఈ ర్యాలీలో ప్రజలందరికీ అభివాదం చేస్తూ లోకేశ్, కేంద్ర మంత్రులు ముందుకు సాగారు.

**ఎన్టీఆర్ విగ్రహం, సైనిక్ స్కూల్ ఆవిష్కరణ**

ర్యాలీ అనంతరం హోసల్లీ క్యాంప్ గంగావతి రోడ్డులోని కమ్మవారి కల్యాణ మండపం వద్దకు చేరుకున్నారు. అక్కడ స్వర్గీయ ఎన్టీఆర్ కాంస్య విగ్రహాన్ని కేంద్ర మంత్రులతో కలిసి లోకేశ్ ఆవిష్కరించారు. అనంతరం హోసల్లీ క్యాంప్‌లో నూతనంగా నిర్మించిన 'శ్రీకృష్ణదేవరాయ సైనిక్ స్కూల్'ను ప్రారంభించారు. సైనిక్ స్కూల్ హాస్టల్ భవనాన్ని కూడా ప్రారంభించారు. స్థానిక తెలుగు వారి యాజమాన్యంలోని విద్యా సంస్థకు కేంద్ర ప్రభుత్వం ఈ సైనిక్ స్కూల్‌ను మంజూరు చేయడం విశేషం.

**నాడు నా భార్య బ్రాహ్మణి అడిగిన ప్రశ్న**

చంద్రబాబు అరెస్టు నాటి కష్టకాలాన్ని లోకేశ్ గుర్తు చేసుకున్నారు. అక్రమ అరెస్టును నిరసిస్తూ కర్ణాటక తెలుగు ప్రజానీకం పెద్ద ఎత్తున ర్యాలీలు చేశారని ఆయన గుర్తు చేశారు. వారి రుణం తీర్చుకునేందుకే ఇక్కడికి వచ్చినట్లు తెలిపారు. "పెద్దాయనను జైలులో పెట్టగానే, మనకు ఈ రాజకీయాలు అవసరమా? అని నా భార్య బ్రాహ్మణి నన్ను అడిగింది" అని లోకేశ్ చెప్పారు. "అందుకు తాను ఒకటే సమాధానం చెప్పానన్నారు. ప్రపంచంలో ఉన్న తెలుగోళ్లంతా మనకు అండగా నిలబడ్డారని బదులిచ్చానని" ఆయన వివరించారు. తెలుగు ప్రజలు ఎక్కడున్నా, వారికి తెలుగుదేశం పార్టీ అండగా నిలుస్తుందని లోకేశ్ భరోసా ఇచ్చారు.

**ఆ పదాలకు ఫుల్ స్టాప్ పెట్టాలి**


సమాజంలో నైతిక విలువలు బాగా పడిపోతున్నాయని లోకేశ్ ఆవేదన వ్యక్తం చేశారు. నైతిక విలువల కోసమే ప్రముఖ ప్రవచనకర్త చాగంటి కోటేశ్వరరావును ప్రభుత్వ సలహాదారునిగా నియమించుకున్నామని చెప్పారు. తెలుగు వాడుక భాషలో మహిళలను అవమానించేలా కొన్ని పదాలు వాడుతున్నామన్నారు. 'గాజులు తొడుక్కున్నావా?', 'అమ్మాయిలా ఏడవొద్దు' వంటి పదాలను ఇకపై ఎవరూ వాడొద్దన్నారు. ఇలాంటి కించపరిచే పదాలకు వెంటనే ఫుల్ స్టాప్ పెట్టాలని ఆయన పిలుపునిచ్చారు.

**'తల్లికి చెప్పలేని పని చేయొద్దు'**

తాను ఎప్పుడూ చాగంటి మాటలను అనుసరిస్తానని లోకేశ్ చెప్పారు. "తల్లికి చెప్పలేని ఏ పనీ మనం చేయొద్దు" అని ఆయన సూచించారు. మనం ఏ నిర్ణయం తీసుకున్నా, అది మన తల్లికి చెప్పగలమా లేదా అని ముందుగా ఆలోచించాలన్నారు. నేటి సమాజంలో పిల్లలు చాలా సున్నితంగా మారిపోయారని ఆందోళన వ్యక్తం చేశారు. కేవలం ఒక్క పరీక్షలో ఫెయిల్ అయితేనే, ఆత్మహత్య చేసుకునే పరిస్థితి చూస్తున్నామన్నారు. జీవితంలో ఓటమి సహజమని, దాని ద్వారానే ఎన్నో గుణపాఠాలు నేర్చుకోవాలని, ఆత్మహత్యలు పరిష్కారం కాదని యువతకు లోకేశ్ దిశానిర్దేశం చేశారు.

# హిందుత్వ ముద్ర కోసం భూమన ఆరాటం

**తిరుపతి :** ఆధ్యాత్మిక నగరి తిరుపతి రాజకీయాలు ఎప్పుడూ ఆసక్తికరంగానే ఉంటాయి. అయితే, గత కొంతకాలంగా వైసీపీ సీనియర్ నేత, టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి చుట్టూ తిరుగుతున్న రాజకీయ పరిణామాలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. తనపై ఉన్న 'హిందూ వ్యతిరేకి' ముద్రను చెరిపేసుకునేందుకు భూమన వేస్తున్న అడుగులు, తాజాగా జరిగిన ఒక ముస్లిం దంపతుల మత మార్పిడి ఉదంతం రాజకీయ వర్గాల్లో వేడి పుట్టిస్తోంది. తిరుపతికి చెందిన యాలమూరి శ్రీనివాస్‌రెడ్డి, పుష్ప దంపతులు ఉపాధి కోసం సుమారు 27 ఏళ్ల క్రితం సౌదీ అరేబియా వెళ్లారు. అక్కడ ఉన్న కాలంలో వారు ఇస్లాం మతాన్ని స్వీకరించి, తమ పేర్లను అబ్దుల్లా, అమీనాగా మార్చుకున్నారు. అన్ని అధికారిక పత్రాల్లోనూ అవే పేర్లతో కొనసాగారు. 2015లో భారతదేశానికి తిరిగి వచ్చిన వీరు తిరుపతిలోని పెద్దకాపు వీధిలో నివాసం ఉంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న భూమన కరుణాకర్ రెడ్డి, స్వయంగా వారి ఇంటికి వెళ్లి పలుమార్లు చర్చలు జరిపారు. హిందూ ధర్మం విశిష్టతను వారికి వివరించి, తిరిగి స్వధర్మానికి రావాలని ప్రేరేపించారు. ఫలితంగా, భూమన నివాసంలో వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య ఆ దంపతులు తిరిగి హిందూ మతాన్ని స్వీకరించారు. అబ్దుల్లా మళ్ళీ శ్రీనివాస్‌రెడ్డిగా, అమీనా పుష్పగా తమ మూలాల్లోకి వచ్చారు. వైఎస్




కుటుంబానికి అత్యంత సన్నిహితుడైన భూమనపై ప్రత్యర్థులు మొదటి నుంచీ ఒకే రకమైన దాడి చేస్తున్నారు. ఆయన నాస్తికుడని, దేవుడిని నమ్మరని, లోలోపల క్రైస్తవ మతాన్ని ప్రోత్సహిస్తారని రాజకీయ విమర్శలు నిత్యం వినిపిస్తుంటాయి. ముఖ్యంగా టీటీడీ చైర్మన్‌గా ఉన్న సమయంలోనూ ఆయనపై అనేక ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో, ఒక ముస్లిం జంటను హిందూ మతంలోకి తీసుకురావడం ద్వారా తనపై ఉన్న వ్యతిరేక ప్రచారానికి భూమన గట్టి కౌంటర్ ఇచ్చే ప్రయత్నం చేశారని విశ్లేషకులు భావిస్తున్నారు. భూమన కరుణాకర్ రెడ్డి టీటీడీ చైర్మన్‌గా ఉన్న సమయంలో ఒక కీలక నిర్ణయం తీసుకున్నారు. తిరుమల ఆస్థాన మండపంలో 90 మంది పీఠాధిపతులు, మఠాధిపతులతో నిర్వహించిన వేద విద్వత్ సదస్సులో ఒక తీర్మానం చేశారు. ఇతర మతాల నుంచి హిందూ మతంలోకి రావాలనుకునే వారికి తిరుమల శ్రీవారి సన్నిధినే వేదికగా చేయాలని, శ్రీవారే వారికి దిక్సూచి కావాలని ఆయన సంకల్పించారు. అయితే, ఈ లోపే ప్రభుత్వం మారిపోవడం, తదుపరి వచ్చిన కూటమి ప్రభుత్వం దీనిపై పెద్దగా ఆసక్తి చూపకపోవడంతో ఆ ప్రక్రియ ఆగిపోయింది. ఇప్పుడు వ్యక్తిగత స్థాయిలో ఆయన ఈ కార్యక్రమాలు చేపడుతున్నారు. ప్రస్తుతం తిరుమల లడ్డూ ప్రసాదం నెయ్యి కల్తీ వ్యవహారం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. ఈ వివాదంలో అప్పటి టీటీడీ బోర్డు పైనా, వైసీపీ ప్రభుత్వం పైనా హిందూ సమాజంలో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. సరిగ్గా ఇలాంటి క్లిష్ట సమయంలో భూమన ఇలాంటి మత పునఃస్వీకరణ కార్యక్రమాలు చేపట్టడం వెనుక రాజకీయ ప్రయోజనాలున్నాయని రాజకీయ పండితులు అభిప్రాయపడుతున్నారు. వైసీపీపై పడిన 'హిందూ వ్యతిరేక' ముద్రను తొలగించుకోవడానికి భూమన కరుణాకర్ రెడ్డి చేస్తున్న ఈ ప్రయత్నాలు క్షేత్రస్థాయిలో ఎంతవరకు ప్రభావం చూపుతాయన్నది ప్రశ్నార్థకమే. మత మార్పిడి చేసుకున్న దంపతులు భూమన కృషిని కొనియాడుతున్నప్పటికీ.. సాధారణ భక్తులు, రాజకీయ ప్రత్యర్థులు దీనిని కేవలం డ్యామేజ్ కంట్రోల్ చర్యగానే చూస్తున్నారు.

## కర్ణాటక సంస్కృతి గొప్పది..

సిందానూరు రక్షణ న్యూస్

కర్ణాటక రాష్ట్రంలోని రాయచూర్ జిల్లా సింధనూరు హోసల్లీ క్యాంప్‌లో ఏర్పాటు చేసిన శ్రీకృష్ణదేవరాయ సైనిక్ స్కూల్‌ను కేంద్ర ఉక్కుశాఖ మంత్రి హెచ్.డి. కుమారస్వామి, కేంద్ర రక్షణశాఖ సహాయ మంత్రి సంజయ్ సేథ్లతో కలిసి ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు.

కర్ణాటక పవిత్ర భూమి అని, ఇక్కడి సంస్కృతి, సంప్రదాయాలు గొప్పవని ఆయన పేర్కొన్నారు. తెలుగు, కన్నడ ప్రజల సంస్కృతుల్లో చాలా సామ్యాలు ఉన్నాయని, రెండు రాష్ట్రాలు అన్నదమ్ముల్లాంటివని తెలిపారు. సైనికులు దేశ సరిహద్దుల్లో ప్రాణత్యాగాలు చేస్తున్నందువల్లే మనం ప్రశాంతంగా జీవిస్తున్నామని, వారి సేవలను ఎప్పటికీ మర్చిపోకూడదని అన్నారు.

పెహల్గాం ఘటనలో ప్రాణాలు కోల్పోయిన అనంతపురం జిల్లా జవాన్ మురళీ నాయక్ ఉదాహరణను ప్రస్తావిస్తూ, దేశం కోసం ప్రాణత్యాగం చేసిన సైనిక కుటుంబాలకు దేశం మొత్తం అండగా నిలుస్తుందని తెలిపారు. చిన్నప్పటి నుంచే పిల్లల్లో దేశభక్తి, విలువలను పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో విలువల ఆధారిత విద్యా బోధనను ప్రారంభించామని, చిన్ననాటి నుంచే మహిళలను గౌరవించడం వంటి విలువలను పిల్లలకు నేర్పాల్సిన అవసరం ఉందని మంత్రి తెలిపారు. విద్యార్థులు మార్కులు తక్కువగా వచ్చినా లేదా జీవితంలో ఎదురుదెబ్బలు తగిలినా నిరుత్సాహపడకుండా మరింత కృషి చేయాలని సూచించారు.

కర్ణాటకలో ఉన్న తెలుగువారు గతంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమంగా అరెస్టు అయినప్పుడు పెద్దఎత్తున అండగా నిలిచారని గుర్తు చేశారు. ఆ సమయంలో కర్ణాటకలోని తెలుగు ప్రజలు చేసిన ఆందోళనలు తమ కుటుంబానికి ఎంతో ధైర్యం ఇచ్చాయని, జీవితాంతం వారికి రుణపడి ఉంటామని అన్నారు.

రాష్ట్రాల మధ్య ఆరోగ్యకరమైన పోటీ ఉంటే అభివృద్ధి సాధ్యమవుతుందని మంత్రి తెలిపారు. గతంలో ఎస్.ఎం. కృష్ణ మరియు చంద్రబాబు నాయుడు మధ్య ఉన్న అభివృద్ధి పోటీ రెండు రాష్ట్రాల పురోగతికి దోహదపడిందన్నారు.

విశాఖ ఉక్కు పరిశ్రమ సమస్యల సమయంలో కేంద్ర ఉక్కుశాఖ మంత్రి హెచ్.డి. కుమారస్వామి ఆంధ్రప్రదేశ్‌కు మద్దతుగా నిలిచారని మంత్రి లోకేష్ పేర్కొన్నారు. అనకాపల్లి జిల్లాలో గ్రీన్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటు ద్వారా లక్షలాది ఉద్యోగ అవకాశాలు కల్పించే దిశగా చర్యలు తీసుకున్నారని తెలిపారు.

కుమారస్వామి ఎప్పుడూ దక్షిణ భారత రాష్ట్రాల అభివృద్ధికి కృషి చేస్తున్న నాయకుడని, ఆయనకు అందరూ అండగా నిలవాలని పిలుపునిచ్చారు. శ్రీకృష్ణదేవరాయ సైనిక్ స్కూల్ దేశంలోని ఉత్తమ సైనిక్ పాఠశాలల్లో ఒకటిగా ఎదగాలని ఆకాంక్షిస్తూ, అవసరమైన సహకారం అందించేందుకు తాను సిద్ధంగా ఉన్నానని మంత్రి పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో విశాఖ ఎంపీ ఎం. శ్రీభరత్, కర్ణాటక మంత్రులు శరణ్ ప్రకాష్ పాటిల్, శివరాజ్ ఎస్. తంగడగి, ఎన్.ఎస్. బోసురాజు తదితరులు, స్థానిక ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## రాజధాని పనులపై సీఎం సమీక్ష

-మొదటిపేజీ తరువాయి

పనులు పూర్తి చేసింది, లక్ష్యాలను ఎంతవరకు చేరుకున్నదన్న అంశంపై ముఖ్యమంత్రి పనుల వారీగా సమీక్షించారు. పనులు వేగంగా పూర్తి చేసేందుకు అవసరమైన కార్మికుల సంఖ్య, యంత్రాల వినియోగం వంటి అంశాలపై కూడా సమావేశంలో సమగ్రంగా చర్చించారు. ఎంత మంది కార్మికులు అవసరం, ప్రస్తుతం ఎంత మంది పనిచేస్తున్నారు, అవసరమైన మిషనరీ ఎంత మేర వినియోగంలో ఉందన్న అంశాలను కూడా అధికారులు వివరించారు.

పనులను వేగవంతం చేయడానికి వారం, నెల వారీగా లక్ష్యాలు నిర్దేశించి వాటిని కచ్చితంగా పూర్తి చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. వర్షాకాలం వచ్చేలోపు పూర్తి చేయాల్సిన పనులపై అధికారులు తమ ప్రణాళికలను వివరించారు.

రాజధాని నిర్మాణాన్ని కేవలం కాంట్రాక్ట్ పనిగా చూడకూడదని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ప్రస్తుతం పనులు చేపడుతున్న ప్రతి ఒక్కరూ చరిత్రలో భాగస్వాములవుతున్నారని అన్నారు. నిర్మాణ సంస్థలు ఎన్నో ప్రాజెక్టులు చేసినప్పటికీ ఒక రాజధాని నగరాన్ని నిర్మించే అవకాశం అందరికీ దక్కదని ఆయన చెప్పారు.

అమరావతిని భవిష్యత్ నగరంగా తీర్చిదిద్దేందుకు అపార అవకాశాలు ఉన్నాయని ముఖ్యమంత్రి తెలిపారు. ప్రభుత్వ ఆలోచనలను క్షేత్రస్థాయిలో అమలు చేసి రాజధానిని అద్భుతంగా నిర్మించాలని నిర్మాణ సంస్థలకు సూచించారు.

నిర్మాణాల్లో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఖర్చులను సమర్థంగా వినియోగించుకోవడం, గ్రీన్ ఎనర్జీ, ఆధునిక సాంకేతికతలను వినియోగించడం వంటి అంశాలపై దృష్టి పెట్టాలని సూచించారు.

రాజధాని ప్రతిష్టను పెంచేలా ఎవరైనా కొత్త ఆలోచనలు సూచించాలనుకుంటే వాటిని ప్రభుత్వంతో పంచుకోవచ్చని ముఖ్యమంత్రి తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన సమయానికి నిర్మాణాలు పూర్తి చేయాల్సిందేనని, ఈ విషయంలో ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు.

పనులు వేగంగా పూర్తి చేసేందుకు అవసరమైతే మ్యాన్ పవర్ పెంచుకోవాలని సూచించారు. ప్రతి నిర్మాణాన్ని సకాలంలో పూర్తి చేసి దశలవారీగా ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని నిర్మాణ సంస్థలకు ముఖ్యమంత్రి ఆదేశించారు.ల

## భానుడి భగభగలు

ఇక ఆదివారం శ్రీకాకుళం జిల్లా ఆముదాలవలస, బూర్జ, హిరమండలం, జలుమూరు, లక్ష్మీనర్సుపేట, పాతపట్నం, సారవకోట, సరుబుజ్జిలి మండలాలు, విజయనగరం జిల్లా గుర్ల, సంతకవిటి మండలాలు, పార్వతీపురం మన్యం జిల్లా పాలకొండ, సీతంపేట మండలాలు, పోలవరం జిల్లా గంగవరం, కూనవరం మండలాలు, తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలాల్లో తీవ్రవడగాల్పులు వీచే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. సోమవారం నుంచి ఉత్తరాంధ్రలో మూడురోజులపాటు అక్కడక్కడ పిడుగులతో కూడిన వర్షాలుకురిసే అవకాశం ఉందని తెలిపారు. భిన్న వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

**ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచన:**

దక్షిణ కోస్తాంధ్ర, దాని పరిసర ప్రాంతాలపై ఉపరితల ఆవర్తనము విస్తరించి ఉందని విపత్తు నిర్వహణ సంస్థ అధఇకారులు తెలిపారు. శనివారం నెల్లూరు జిల్లా గూడూరులో 41.2 డిగ్రీలు, తిరుపతి జిల్లా రేణిగుంటలో 41.1 డిగ్రీలు, కృష్ణా జిల్లా పెద్దపారుపూడిలో 40.9 డిగ్రీలు, చిత్తూరు జిల్లా నగరిలో 40.4 డిగ్రీలు,మన్యం జిల్లా వీరఘట్టంలో 40.3 డిగ్రీలు, విజయనగరం జిల్లా గుర్లలో 40.1 డిగ్రీల చొప్పున గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదైనట్లు వెల్లడించారు. వడగాలులు వీస్తున్నందున మహిళలు, పిల్లలు, వృద్ధులు సరైన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

## విద్యార్థులకు కెరీర్ గైడెన్స్, టెక్నాలజీకి అనుగుణంగా స్కిల్స్

ప్రపంచంలో ఏ దేశానికి వెళ్లినా టెక్నాలజీలో మన తెలుగు వారు ఉంటారని తెలియజేశారు. ప్రభుత్వం ప్రోత్సాహంతో రాష్ట్రానికి టెక్నికల్ హబ్?గా మార్చేందుకు ప్రణాళికలు రుపొందించడం జరిగిందని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. టెక్నాలజీకి అమలుకు సీఎం చంద్రబాబు అధిక ప్రాధాన్యత ఇస్తారని మంత్రి తెలిపారు. దాదాపు 25 యేళ్ల క్రితమే సీఎం చంద్రబాబు టెక్నాలజీ గురించి మట్లాడారని మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు.

**ఏఐపై అవగాహన పెంచేందుకే:**

ఏఐ సహాయంతో పది మంది చేసే పనిని ఒక్కరే చేయగలరని ఏపీ డిజిటల్ టెక్నాలజీ ఇండస్ట్రీ చైర్మన్ శ్రీధర్ కొసరాజు అన్నారు. ఏఐ ద్వారా రాబోయే సవాళ్లను ఎదుర్కొవాడనికి ముందుగానే మనం సిద్ధంగా ఉండాలని ఆయన గుర్తు చేశారు. సీఎస్ఈ గ్రాడ్యుయ్యేట్?లు కేవలం ప్రోగ్రామింగ్ సాఫ్?వేర్?ను నేర్చుకోవడం కాకుండా డిజైన్ సిస్టమ్?తో పాటు డొమైన్ నైపుణ్యాలను మెరుగు పరచుకోవాలన్నారు. విద్యార్థులు ఏఐలో మరింత పరిణితిని సాధించాల్సి ఉందన్నారు. ప్రస్తుతం ఉన్న పోటీ ప్రపంచంలో ఏఐతో పోటీ తప్పని పరిస్థితిగా మారిందని వివరించారు.



## దుమ్మురేపిన 'రాకాస' ఫస్ట్ డే కలెక్షన్స్
## సంగీత్ శోభన్ హారర్ కామెడీకి పాజిటివ్ టాక్

యంగ్ హీరో సంగీత్ శోభన్, నయన్ సారిక జంటగా నటించిన హారర్ కామెడీ ఎంటర్‌టైనర్ రాకాస థియేటర్లలో మంచి స్పందనను అందుకుంటోంది. విడుదలైన మొదటి రోజే పాజిటివ్ టాక్ సొంతం చేసుకుని బాక్సాఫీస్ వద్ద మంచి ఓపెనింగ్స్ నమోదు చేసింది. ప్రీమియర్స్‌తో కలిపి 'రాకాస' చిత్రం వరల్డ్‌వైడ్‌గా సుమారు రూ.5.6 కోట్ల గ్రాస్ వసూళ్లు సాధించింది. ఇండియాలో మాత్రమే రూ.2.60 కోట్ల నెట్ కలెక్షన్స్ నమోదు చేసినట్లు ట్రేడ్ వర్గాలు వెల్లడించాయి. తొలి రోజు థియేటర్లలో 36 శాతం ఆక్యుపెన్సీ నమోదైంది. వీకెండ్ కావడంతో ఈ సినిమా కలెక్షన్స్ మరింత పెరిగే అవకాశం ఉందని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు. సినిమాకు వస్తున్న స్పందనపై నిర్మాత నిహారిక కొణిదెల ఆనందం వ్యక్తం చేశారు. పిల్లల నుంచి పెద్దల వరకు అందరూ మూవీని ఎంజాయ్ చేస్తున్నారు. ఓవర్సీస్‌లో కూడా మంచి రెస్పాన్స్ వస్తోంది అని తెలిపారు. ఇటీవల మూవీ టీం సక్సెస్ మీట్ నిర్వహించి విజయోత్సవాలు జరుపుకుంది. ఈ చిత్రానికి మానస శర్మ దర్శకత్వం వహించారు. ప్రధాన పాత్రల్లో సంగీత్ శోభన్, నయన్ సారికతో పాటు గెటప్ శ్రీను, వెన్నెల కిశోర్, బ్రహ్మాజీ, తనికెళ్ల భరణి, ఆశిష్ విద్యార్థి, అన్నపూర్ణ తదితరులు కీలక పాత్రలు పోషించారు. జీ స్టూడియోస్ సమర్పణలో పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్‌పై ఈ చిత్రాన్ని నిర్మించారు. గ్రామంలో ఉన్న ఓ పాడుబడిన కోటలో వందల ఏళ్లకు ఒకసారి మేల్కొనే రాక్షసుడు కథకు కేంద్రబిందువుగా ఉంటుంది. గ్రామస్తులు నమ్మే ఆచారం ప్రకారం... ఆ రాక్షసుడికి బలి ఇస్తే గ్రామం క్షేమంగా ఉంటుందని విశ్వసిస్తారు. ఈ క్రమంలో హీరో వీరు (సంగీత్ శోభన్)ను కోటలోకి పంపే పరిస్థితి వస్తుంది. అతను ఆ ప్రమాదం నుంచి ఎలా బయటపడతాడు? అతని స్నేహితులు ఎలా సహాయపడతారు? అన్నది కథలో ఆసక్తికరంగా మలిచారు. రాకాస చిత్రం హారర్ -- కామెడీ మిశ్రమంతో ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. ఫస్ట్ డే నుంచే మంచి వసూళ్లు సాధించిన ఈ సినిమా... వీకెండ్‌లో మరింత జోరు చూపించే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

# హీరో నుంచి డైరెక్టర్‌గా కిరణ్ అబ్బవరం కొత్త ప్రయాణం...
## 'రియాలిటీ'తో ట్రిపుల్ రోల్‌కు రెడీ!



టాలీవుడ్ యంగ్ హీరో కిరణ్ అబ్బవరం ప్రస్తుతం కెరీర్‌లో గోల్డెన్ ఫేజ్‌ను ఆస్వాదిస్తున్నారు. వరుస విజయాలతో బాక్సాఫీస్ వద్ద తన స్థాయిని పెంచుకున్న ఈ హీరో... ఇప్పుడు షాకింగ్ నిర్ణయం తీసుకుని అందరినీ ఆశ్చర్యపరుస్తున్నారు. ఇటీవల 'క', 'కె-ర్యాంప్' సినిమాలతో మంచి విజయాలు అందుకున్న కిరణ్ అబ్బవరం... తన మార్కెట్‌ను గణనీయంగా పెంచుకున్నారు. ఈ విజయాల తర్వాత నిర్మాతలు ఆయనకు రూ.10 కోట్ల వరకు రెమ్యునరేషన్ ఇవ్వడానికి సిద్ధమవుతున్నారని టాక్ వినిపిస్తోంది. అయితే ఇలాంటి భారీ ఆఫర్లను పక్కనబెట్టి... తనలోని దర్శకుడిని బయటకు తీసుకురావాలని కిరణ్ నిర్ణయించుకోవడం ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. ప్రస్తుతం జనరేషన్‌కు తగ్గ కథతో 'రియాలిటీ' అనే ప్రాజెక్ట్‌ను సిద్ధం చేసుకున్న కిరణ్ అబ్బవరం... ఈ సినిమాతో దర్శకుడిగా పరిచయం కానున్నారు. గతంలో షార్ట్ ఫిలిమ్స్ చేసిన అనుభవంతో ఇప్పుడు ఫుల్ లెంగ్త్ మూవీకి రెడీ అయ్యారు. ఈ సినిమా మే 2026లో షూటింగ్ ప్రారంభం కానుండగా... దీపావళి కానుకగా నవంబర్‌లో విడుదల చేయాలని ప్లాన్ చేస్తున్నారు. కేవలం నటుడిగానే కాదు... నిర్మాతగా కూడా కిరణ్ ఫుల్ బిజీగా ఉన్నారు. తన సొంత బ్యానర్‌లో నిర్మిస్తున్న 'తిమ్మరాజుపల్లె టీవీ' సినిమా ఏప్రిల్ 17న విడుదలకు సిద్ధంగా ఉంది. ఇక వెండితెరతో పాటు డిజిటల్ ప్లాట్‌ఫార్మ్‌లపై కూడా తన ముద్ర వేసేందుకు కిరణ్ ప్రయత్నిస్తున్నారు. ప్రముఖ అమెజాన్ ప్రైమ్ వీడియో కోసం రూపొందుతున్న వెబ్ సిరీస్ ద్వారా ఓటీటీ రంగంలోకి అడుగుపెడుతున్నారు. 'రియాలిటీ' సినిమాతో కిరణ్ అబ్బవరం ఒకేసారి నటుడు, దర్శకుడు, నిర్మాతగా మూడు బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ నిర్ణయం ఆయన కెరీర్‌లో కీలక మలుపుగా మారే అవకాశం ఉంది. మొత్తానికి, కిరణ్ అబ్బవరం తీసుకున్న ఈ సాహసోపేత నిర్ణయం టాలీవుడ్‌లో కొత్త ట్రెండ్‌కు నాంది పలికే అవకాశం ఉంది. 'రియాలిటీ' సినిమాతో ఆయన దర్శకుడిగా కూడా విజయాన్ని అందుకుంటారా అన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.



## మృణాల్, అడివిశేష్‌లకు సంకెళ్లు, పోలీస్ వ్యాన్‌లో ఎంట్రీ.. 'డెకాయిట్' వినూత్న ప్రమోషన్స్!

టాలెంటెడ్ హీరో అడివి శేష్, బాలీవుడ్ బ్యూటీ మృణాల్ ఠాకూర్ జంటగా నటించిన క్రేజీ ప్రాజెక్ట్ 'డెకాయిట్' ఈ సినిమా ఏప్రిల్ 10న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కాబోతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో చిత్ర యూనిట్ ప్రమోషన్స్ స్పీడ్ పెంచింది. తాజాగా ముంబైలో జరిగిన ఈ సినిమా హిందీ ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో చిత్రబృందం చేసిన ఒక వినూత్న ప్రయోగం ఇప్పుడు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది.

సాధారణంగా సినిమా ఈవెంట్లకు హీరో హీరోయిన్లు ఎంతో స్టైలిష్‌గా కార్లలో దిగుతారు. కానీ, 'డెకాయిట్' టీమ్ మాత్రం ట్రెండ్‌కు భిన్నంగా ప్లాన్ చేసింది. ఈ ఈవెంట్‌కు హీరోయిన్ మృణాల్ ఠాకూర్‌తో పాటు హీరో అడివి శేష్‌లను ఒక పోలీస్ వ్యాన్‌లో, చేతులకు సంకెళ్లు (ఝఅనఎబటటం) వేసి తీసుకువచ్చారు. బాలీవుడ్ దర్శకుడు అనురాగ్ కశ్యప్ ఈ చిత్రంలో పోలీస్ పాత్రలో నటిస్తుండగా అతడే మృణాల్‌ని సంకెళ్లతో వ్యాన్ దింపి ఈవెంట్ వేదికపైకి నడిపించుకుంటూ తీసుకువెళ్లారు. మొదట ఇది చూసిన మీడియా ప్రతినిధులు, అభిమానులు ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. అయితే సినిమా కథాంశం నేర ప్రపంచం, రివెంజ్ డ్రామా చుట్టూ తిరుగుతుండటంతో.. మూవీ థీమ్‌కు తగ్గట్టుగానే ఈ వెరైటీ పబ్లిసిటీ స్టంట్‌ను ప్లాన్ చేశారని తెలిసి అంతా ఊపిరి పీల్చుకున్నారు.



## రామాయణలో మరో పవర్‌ఫుల్ పాత్రలో రణ్‌బీర్

భారతీయ ఇతిహాసం 'రామాయణం' ఆధారంగా చాలా సినిమాలు ఇప్పటికే అలరించాయి. ఈ క్రమంలో హిందీలో 'రామాయణ' చిత్రాన్ని నితీష్ తివారీ తెరకెక్కిస్తున్న విషయం తెలిసిందే. ఈ సినిమాలో రాముడిగా రణ్‌బీర్ కపూర్, సీతగా సాయిపల్లవి, లక్ష్మణుడిగా రవి దుబే, హనుమంతుడిగా సన్నీ డియోల్, రావణుడిగా యశ్ నటిస్తున్నారు. అయితే, ఇటీవల ఈ మూవీ నుంచి విడుదలైన టీజర్ ప్రేక్షకులను మెప్పిస్తుంది. తాజాగా ఈ మూవీ గురించి రణ్‌బీర్ ఒక ఆసక్తికరమైన విషయాన్ని పంచుకున్నారు. ఇందులో తను ద్విపాత్రాభినయం చేసినట్లు పేర్కొన్నారు. ప్రైమ్ ఫోకస్ స్టూడియోస్, డీఎన్‌ఈజీ సంస్థ, మాన్‌స్టర్ మైండ్ క్రియేషన్స్ పతాకాలపై భారీ బడ్జెట్‌తో నమిత్ మల్హోత్రా ఈ సినిమాను రెండు భాగాలుగా నిర్మిస్తున్నారు. ఒక వేదికపై రణ్‌బీర్ మాట్లాడుతూ రామాయణ చిత్రంలో శ్రీరాముడి పాత్రతో పాటు పరశురాముడిగా కూడా నటిస్తున్నట్లు ప్రకటించారు. శ్రీ మహావిష్ణువు ఆరో అవతారం పరశురాముడిగా కూడా నటించే ఛాన్స్ తనకు రావడం నిజంగానే అదృష్టంగా భావిస్తున్నట్లు చెప్పుకొచ్చారు. ఒక నటుడిగా, హావభావాలతో పాటు ఆ పాత్రల వెనుక దాగిన ఆధ్యాత్మికతను, భావోద్వేగాలను లోతుగా అర్థం చేసుకున్నానని తెలిపారు. రామాయణం గురించి పూర్తిగా తెలుసుకునేందుకు సుమారు ఏడాది పాటు సమయం కేటాయించానని ఆయన అన్నారు.

Printed and Published by G. Narendra, Editor,1-4-55, Bapatla, Bapatla District.Phone: 8185 997507...

# ప్రజా ప్రయోజనాల దృష్ట్యా మెట్రో విస్తరణకు ప్రభుత్వ నిర్ణయం

హైదరాబాద్ మెట్రోరైలును ప్రభుత్వం తీసుకునేందుకు ఉద్దేశించిన తీర్మానాన్ని శాసన సభ ఆమోదించింది. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రవేశపెట్టిన తీర్మానానికి సభ ఆమోదం తెలిపింది. హైదరాబాద్ మెట్రో విస్తరణకు ఉన్న అడ్డంకులు తొలగించేందుకే ప్రభుత్వం మెట్రోరైల్‌ను స్వాధీనం చేసుకోవాలనే నిర్ణయానికి వచ్చినట్టు తీర్మానం పెట్టిన తర్వాత వివరించారు. ప్రజా ప్రయోజనాల దృష్ట్యా మెట్రో విస్తరణకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. మెట్రో విస్తరణకు ఉన్న అడ్డంకులపై సమీక్షించామని అన్నారు. ప్రస్తుతం 69 కి.మీ. మెట్రో నిర్మాణం జరిగిందని చెప్పారు. మెట్రో ఫేజ్–2ఏ కింద 76.4 కి.మీ, మెట్రో ఫేజ్–2బీ కింద 86.1 కి.మీ మేర నిర్మాణం కోసం కేంద్రానికి ప్రతిపాదనలు పంపామని వెల్లడించారు. మెట్రో విస్తరణపై సీఎం అసెంబ్లీలో ప్రసంగించారు.



"మెట్రో విస్తరణ జరగాలంటే కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం కలిసి విస్తరించాలి. విస్తరణకు అవసరమైన విధివిధానాలను, కార్యాచరణను ముందుకు తీసుకువెళ్లాలి అంటే ఫేస్–1ను రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాల్సిన పరిస్థితులు ఉత్పన్నం అయ్యాయి. అందుకోసం మెట్రో–1 ఎల్ఎన్ టీ రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకోవటానికి అవసరమైన తీర్మానాన్ని సభలో ప్రవేశపెట్టాను. సభ్యులందరినీ ఏకాగ్రీవంగా ఈ తీర్మానాన్ని ఆమోదించవల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను. అలాగే ఫేస్–2 విస్తరణకు త్వరగా ఆమోదం పొందేందుకు రాష్ట్ర ప్రభుత్వం గట్టిగా కృషి చేయాలని కోరుకుంటున్నాం" – రేవంత్ రెడ్డి, సీఎం

మెట్రో ఫేజ్–1 నుంచి వైదొలిగేందుకు ఎల్ అండ్ టీ ఒప్పుకుంది : మెట్రో ఫేజ్?–1 నుంచి వైదొలిగేందుకు ఎల్? అండ్ ?టీ అంగీకరించిందని మంత్రి శ్రీధర్?బాబు తెలిపారు. మెట్రో రెండో దశలో పాల్గొనాలని ప్రభుత్వం కోరిందని, మెట్రో ఫేజ్?–2ఏ, బీలో పాల్గొనేందుకు ఎల్?అండ్?టీ సుముఖంగా లేదని మంత్రి తెలిపారు. "మెట్రో రెండో దశలో పాల్గొనాలని ఎల్ అండ్ టీని ప్రభుత్వం కోరింది. మెట్రో ఫేజ్–2ఏ, బి పాల్గొనేందుకు ఎల్ అండ్ టీ సుముఖంగా లేదు. మెట్రో ఫేజ్–1 నుంచి వైదొలిగేందుకు ఎల్ అండ్ టీ ఒప్పుకుంది" – శ్రీధర్?బాబు, మంత్రి

# అంగన్‌వాడీ పిల్లలకు బ్రేక్ ఫాస్ట్ స్కీమ్

-మొదటిపేజీ తరువాయి

దయాకర్ రెడ్డి, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

**న్యూట్రిషన్ ఫుడ్ అందడం లేదు**

ఈ సందర్భంగా మాట్లాడిన సీఎం, ఈ పథకం ప్రారంభోత్సవానికి ఒక మంచి నేపథ్యం ఉందని గుర్తు చేశారు. గతంలో దేశంలో నిరక్షరాస్యతను తగ్గించేందుకు, వ్యవసాయ అభివృద్ధికి తొలి ప్రధాని ఎడ్యుకేషన్, ఇరిగేషన్?కు ప్రాధాన్యత ఇచ్చారని, దేశంలో ప్రస్తుతం ఫుడ్ సెక్యూరిటీ ఉందని, కానీ న్యూట్రిషన్ ఫుడ్ అందడం లేదని తెలిపారు. అందుకే ప్రభుత్వం బిడ్డ కడుపులో ఉన్నప్పటి నుంచే తల్లికి పౌష్టిక ఆహారం అందిస్తోందని అన్నారు. ఇప్పుడు బ్రేక్ ఫాస్ట్ పథకాన్ని కూడా ప్రారంభించామని పేర్కొన్నారు.

**ముందుగా మీ సమస్యలనే పరిష్కరిస్తాం**

ప్రభుత్వం ఎంత మంచి ప్రణాళికలు చేసినా, అమలు చేయాల్సింది అంగన్‌వాడీ టీచర్లు మాత్రమేనని, అందుకే ప్రభుత్వం వారిపై గురుతర బాధ్యత పెట్టిందని స్పష్టం చేశారు. అంగన్‌వాడీ చిన్నారులను సొంత బిడ్డల్లా చూసుకుని, వారికి పౌష్టికాహారం అందించాలని కోరారు. అంగన్?వాడీ సిబ్బందిని ప్రభుత్వం కుటుంబ సభ్యుల్లా భావిస్తోందన్న ఆయన, ఆ శాఖ సమస్యలపై ఎప్పటికప్పుడు చర్చిస్తున్నామని, ఏ మాత్రం ఆర్థిక వెసులుబాటు కలిగినా ముందుగా వారి సమస్యలనే పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు.

**అద్దె భవనాల్లో ఉండటానికి వీల్లేదు**

ఈ క్రమంలోనే అంగన్‌వాడీ కేంద్రాలు అద్దె భవనాల్లో ఉండటానికి వీల్లేదని, సొంత భవనాలు నిర్మించేందుకు అవసరమైన ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు సీఎం స్పష్టం చేశారు. ఆరేళ్లలోపు పిల్లలకు పౌష్టికాహారం అందితేనే వారిలో మానసిక ఎదుగుదల ఉంటుందని, పౌష్టికాహారం లేకపోవడం వల్లే ఎక్కువ సమస్యలు వస్తున్నాయని తెలిపారు. భవిష్యత్?లో అవే అనారోగ్య సమస్యలకు దారి తీస్తున్నాయని అన్నారు. అలాంటి పరిస్థితులు రాకుండా ఉండేందుకే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇలాంటి పథకాలను ప్రవేశపెట్టిందని వివరించారు.



"దేశంలో ప్రస్తుతం ఫుడ్ సెక్యూరిటీ ఉంది. కానీ పౌష్టికాహారం అందట్లేదు. బిడ్డ కడుపులో ఉన్నప్పటి నుంచే తల్లికి పౌష్టికాహారం అందిస్తున్నాం. అంగన్‌వాడీ సిబ్బందిని ప్రభుత్వం కుటుంబ సభ్యుల్లా భావిస్తోంది. అంగన్?వాడీ సిబ్బంది సమస్యలపై ఎప్పటికప్పుడు చర్చిస్తున్నాం. అంగన్?వాడీ కేంద్రాలు అద్దె భవనాల్లో ఉండటానికి వీల్లేదు. సొంత భవనాలు నిర్మించేందుకు ప్రణాళికలు రూపొందించాలి. ఆరేళ్లలోపు పిల్లలకు పౌష్టికాహారం అందితేనే మానసిక ఎదుగుదల ఉంటుంది. పౌష్టికాహారం లేకపోవడం వల్లే ఎక్కువ సమస్యలు వస్తున్నాయి"

# అమరావతికి చట్టబద్ధత..

-మొదటిపేజీ తరువాయి

కార్యదర్శి, ఏపీ సీఎస్ కు పంపిన అసెంబ్లీ సెక్రటరీ జనరల్. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. అమరావతి నిర్మాణ బాధ్యతను పార్లమెంటు తీసుకుంటుందని ప్రధాని భరోసా ఇచ్చారు. రైతులు ఇచ్చింది భూములు కాదు రాష్ట్రానికి భవిష్యత్తును ఇచ్చారు. సెల్ఫ్ సస్టైన్ ప్రాజెక్టుగా అమరావతి నిర్మితం అవుతుందని చెప్పాం.. అదే జరిగి తీరుతుంది. రాజధాని వల్ల ఏం జరుగుతుందనే వ్యక్తులు హైదరాబాద్ నుంచి ఏడాదికి 1.05 లక్ష కోట్ల మేర వస్తున్న ఆదాయం చూడాలి. ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే ప్రాంతంగా అమరావతి ఉంటుంది. ఉద్యోగ ఉపాధి అవకాశాలు కలుగుతాయి. 2019లో ఒక్కఛాన్స్‌తో ప్రజావేదిక కూల్చి విధ్వంస పాలన మొదలు పెట్టారు. 30 ఏళ్లు వెనక్కు వెళ్లింది. రైతులపై ఉక్కు పాదం మోపారు, కేసులు, బూట్లు, లాఠీలతో తన్నులు, అడ్డగోలు కేసులు, కీచకపర్వం చేశారు. శాసన మండలిలో సెలెక్ట్ కమిటీతో బిల్లు పాస్ చేయాలని చూశారు. అయినా హైకోర్టు కాపాడింది. ఈ తరహా పాలన తుగ్లక్ నిర్ణయం అని, పెట్టుబడులు రావని మీడియా పెద్ద ఎత్తున రాసింది. గత పాలనలో నేను, పవన్ కల్యాణ్ సహా అంతా బాధితులమే. కూటమిగా ఏర్పడి 94 శాతం స్ట్రైక్ రేట్ సాధించాం. కేంద్రం రూ.15వేల కోట్లు తక్షణం అందించింది. అమరావతి పనులు రీస్టార్ట్ చేశాం. 2028కి పనులు అన్నీ పూర్తి చేసి అమరావతికి ఓ షేప్ తీసుకువస్తాం. 2027 నాటికి ట్రంక్ రోడ్లు, లేఅవుట్స్ సహా వివిధ మౌలిక సదుపాయాలు పూర్తి అవుతాయి. రూ.56 వేల కోట్ల విలువైన 91 పనులు వేగంగా జరుగుతున్నాయి.

వైసీపీ బుద్ధి ఇంకా మారలేదు. అవే కుట్రలు, కుతంత్రాలు చేస్తున్నారు. రాజ్యాంగంలో రాజధాని అనే పేరే లేదంటారు. వీళ్లకు ఓ ప్రత్యేకమైన రాజ్యాంగం ఉందా? రాజారెడ్డి రాజ్యాంగాన్ని వీళ్లు అనుసరిస్తారు. దేశం అనుసరించేది అంబేద్కర్ రాసిన రాజ్యాంగమే.

ఏపీకి ఒక్కటే రాజధాని.. అది అమరావతి మాత్రమే. అదే శాశ్వతం. రాజధానిని ఎవరూ టచ్ చేయలేరు, ఇంచ్ కూడా కదలదు. రాజధానిలో అగ్ని ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ప్రధాని వచ్చిన సమయంలో ఓమారు, ఆ తర్వాత మరోమారు, రెండు రోజుల క్రితం అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. ఇలాంటి ఘటనలపై కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరిస్తున్నాను. అమరావతి ఆంధ్రప్రదేశ్ గుండె, ఆంధ్రప్రదేశ్ ఆత్మ, ఆమరావతి అందరిదీ అనేలా ఈ నగర నిర్మాణం చేస్తాం. హైదరాబాద్, అమరావతి రెండు నగరాలు అభివద్ధికి చిరునామాలుగా మారాలి. భవిష్యత్ నగరం అమరావతి, బ్లూ, గ్రీన్ నగరంగా ఇది నిర్మితం అవుతుంది. దేశం గర్వించేలా అమరావతిని నిర్మించి తీరుతాం. ఒకే రాజధాని అభివద్ధి మాత్రం అన్ని ప్రాంతాలకూ విస్తరిస్తాం. మూడు రీజియన్లుగా రాష్ట్రాన్ని అభివద్ధి చేస్తాం, విశాఖ, అమరావతి, తిరుపతి రీజియన్లు విస్తతంగా అభివద్ధి అవుతాయి. అమరావతి అజేయం, అమరావతి అద్భుతం, అమరావతితోనే తెలుగు వైభవం. ఈ తీర్మానానికి మద్దతు పలికిన అందరికీ ధన్యవాదాలు తెలియచేస్తున్నాను అని శాసన సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

# వైఎస్సార్సీపీ మళ్లీ రాదు.. వచ్చినా ఏం చేయలేదు

-మొదటిపేజీ తరువాయి

కక్ష గట్టిన జగన్ మహిళల్ని రోడ్లపైకి ఈడ్చారని ఆరోపించారు. మహిళలకు మద్దతుగా అమరావతి వెళ్తే ముళ్ల కంచెలు వేసి అడ్డుకున్నారని తెలిపారు. అప్పట్లో అమరావతి చాలా ఆందోళనగా ఉండేదని గుర్తు చేశారు. చట్టసభలోని సభ్యులకే రక్షణ లేకపోతే బయటి ప్రజల పరిస్థితి గురించి ఏం చెబుతామని పవన్ ఆరోపించారు. జగన్ చేసిన అన్యాయాన్ని కేంద్రం దృష్టికి తీసుకెళ్లామని చెప్పారు. అమరావతి ఏపీకి ఏకైక రాజధానిగా ఉంటుందని చెప్పామని, ప్రజలు అర్థం చేసుకుని కూటమిని గెలిపించారని, ఇప్పుడు ఆ మాట నిలబెట్టుకునే క్రమంలో అడుగు పడిందని తెలిపారు. చట్టసభలో ఇచ్చేది కేవలం హామీ కాదని, చిత్తశుద్ధితో అమలు చేయాల్సిందేనని స్పష్టం చేశారు.

ఒకటే నేల, ఒకటే రాష్ట్రం, ఒకటే జాతి

భూమి ఇచ్చిన చిన్న రైతులతో పాటు మిత్తల్ వంటి పారిశ్రామికవేత్తలు కూడా స్థిరత్వం అడుగుతున్నారని, మనం ఐక్యంగా ఉంటేనే ప్రభుత్వం సుస్థిరంగా ఉంటుందని పవన్ కల్యాణ్ గట్టిగా చెప్పారు. మనం ప్రాంతీయ భావనలు పక్కన పెట్టి ఆంధ్రా అని చెప్పుకుందామని, ఒకటే నేల, ఒకటే రాష్ట్రం, ఒకటే జాతి అని బలంగా చెప్పాలని పిలుపునిచ్చారు. ఇక్కడ ఎవరికి డబ్బులు ముఖ్యం కాదని, ఎవరి ఆదాయమార్గాలు వారికున్నాయని చెప్పారు. నేరమయ రాజకీయాలను ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించేది లేదని, అప్పుడే ఏపీకి పెట్టుబడులు బలంగా వస్తాయని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.



హైదరాబాద్ అభివృద్దిని స్వయంగా చూశామని, చంద్రబాబుని అప్పుడు కొందరు విమర్శించినా ఇప్పుటి తరం ఆనాటి పనుల ఫలితాన్ని అనుభవిస్తోందని వివరించారు. హైదరాబాద్, సికింద్రాబాద్ గతంలో ఉండేవని సైబరాబాద్ మాత్రం చంద్రబాబు సృష్టించిన నగరమని కొనియాడారు. ఇలాంటి నమ్మకంతోనే అమరావతి శాశ్వత రాజధాని అన్న తీర్మానానికి సంపూర్ణ మద్దతిస్తున్నట్లు చెప్పారు. "పొట్టి శ్రీరాములు త్యాగ ఫలితం వల్ల ఆంధ్రరాష్ట్రం ఏర్పాటైంది. రాష్ట్రం ఏర్పడి ఇన్నేళ్లయినా ఇప్పటికీ రాజధాని కోసం కొట్టుకుంటున్నాం. ఇప్పటికీ రాజధాని, సరైన హైకోర్టు లేదని తలుచుకుంటే బాధేస్తోంది. రాజకీయ స్థిరత్వం చాలా ముఖ్యం. తెలంగాణ వేరు, ఆంధ్ర వేరు అనే భావన లేదు తెలుగునేల అనే భావన ఉండేది. రాష్ట్రాన్ని విభజించేటప్పుడు కాంగ్రెస్ బాధ్యతగా వ్యవహరించలేదు. రాష్ట్రం ఏర్పడే నాటికి సరైన కార్యాలయాలు లేవు. చంద్రబాబు బలమైన ఆశావాది కాబట్టి, కార్యాలయాలు లేకపోయినా పనిచేశారు. టెంట్ వేసుకొని అయినా పని చేద్దామని చంద్రబాబు ఆశించారు.

ఏపీపై ఉన్న గౌరవం వల్లే 2014లో చంద్రబాబుకు మద్దతు ఇచ్చాను. చంద్రబాబు లాంటి వ్యక్తి చేతిలో ఏపీ ఉంటే బాగుంటుందని మద్దతు ఇచ్చాను. రాజధాని కోసం మెజార్టీ రైతులు ఇష్టపూర్వకంగానే భూములు ఇచ్చారు. ఎలాంటి గొడవలు లేకుండా 33 వేల ఎకరాలు రాజధాని కోసం సేకరించారు. 2019లో ప్రభుత్వం మారాక అమరావతిపై కక్ష కట్టారు. రాజధాని కోసం భూములిచ్చిన రైతులను వైఎస్సార్సీపీ హయాంలో హింసించారు" అని పవన్ కల్యాణ్ మండిపడ్డారు.

## అక్రమ మైనింగ్‌లపై సభలో దుమారం

-మొదటిపేజీ తరువాయి

బీఆర్ఎస్ శాసనసభాపక్ష ఉపనేత హరీశ్‌రావు మాట్లాడుతూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి చెందిన రాఘవ కన్‌స్ట్రక్షన్స్ అనుమతులు లేకుండా క్రషర్స్ నడుపుతోందని ఆరోపించారు. నిబంధనలు ఉల్లంఘించి మైనింగ్ చేపడుతున్నా ప్రభుత్వం చూసీచూడనట్లు వ్యవహరిస్తోందని ఆక్షేపించారు. రక్షకులే భక్షకులయ్యారని ఆరోపించారు. ప్రభుత్వ ఖజానాకు తూట్లు పొడుస్తున్న అంశంపై సభాసంఘం వేయాలని డిమాండ్ చేశారు. హరీశ్‌రావు వ్యాఖ్యలను తప్పుపట్టిన మంత్రులు శ్రీధర్‌బాబు, వాకిటి శ్రీహరి, సీతక్క, అడ్లూరి లక్ష్మణ్ పొంగులేటి పేరు ప్రస్తావించడాన్ని తప్పుపట్టారు. పదేళ్లలో ఇసుక, ఇతర మైనింగ్‌లో జరిగిన అక్రమాలపైనా నజర్ పెట్టాలని అమాత్యులు సూచించారు. మొత్తం వ్యవహారంపై శాఖాపరమైన విచారణ చేపడతామని గనుల శాఖ మంత్రి వివేక్ ప్రకటించారు.

**సీబీసీఐడీ విచారణకు ఆదేశం**

మంత్రుల సమాధానాలతో సంతృప్తి చెందని బీఆర్ఎస్ శాసనసభ్యులు అసెంబ్లీ వెల్ వద్ద బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఉపముఖ్యమంత్రి భట్టి విజ్ఞప్తి చేసినా శాంతించకపోవటంతో జోక్యం చేసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాఘవ కన్‌స్ట్రక్షన్ సహా పదేళ్లలో అక్రమ మైనింగ్ చేపట్టిన సంస్థల అవినీతిపై సీబీసీఐడీ విచారణకు ఆదేశిస్తున్నట్లు ప్రకటించారు. మంత్రి పొంగులేటికి రాఘవ కన్‌స్ట్రక్షన్ సంస్థతో సంబంధంలేదని సీఎం స్పష్టం చేశారు.

**నిరసన మధ్యే పద్దులకు శాసనసభ ఆమోదం**

పద్దులపై చర్చ, మంత్రుల సమాధానం పూర్తయినట్లు ప్యానల్ స్పీకర్ ప్రకటించారు. 8 పద్దులకు శాసనసభ ఆమోదం తెలిపింది. బీఆర్ఎస్ సభ్యుల నిరసన మధ్యే పద్దులకు ఆమోద ముద్ర వేసింది. 2025–26 అదనపు వ్యయ అంచనాను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సభలో ప్రవేశపెట్టారు. అనంతరం శాసన సభ రేపటికి వాయిదా పడింది.

"అక్రమ మైనింగ్ విచారణకు ఈ ప్రభుత్వం సిద్ధం. గంగుల కమలాకర్, వద్దిరాజు రవిచంద్ర మైనింగ్‌పై విచారణ జరిపించేందుకు సిద్ధం. నేరెళ్లలో ఇసుక అక్రమాలు, ఎస్సీలపై చేసిన దాడులపై విచారణ జరిపిస్తాం. గతంలో మైనింగ్‌శాఖను పదేళ్లపాటు కేటీఆర్ తను గుప్పిట్లోనే పెట్టుకున్నారు. ఇసుక మాఫియా, అక్రమాలకు పాల్పడింది బీఆర్ఎస్ నేతలు, వారి బంధువులే. దాడులు చేయించి వద్దిరాజు రవిచంద్ర వంటివారిని బెదిరించి దారిలోకి తెచ్చుకున్నారు. స్వయంగా హరీశ్‌రావు తమ్ముడు మహేశ్వర్‌రావు ఇసుక మాఫియా నడిపారు. హరీశ్‌రావు సోదరుడి అక్రమాల వల్లే కేటీఆర్ మైనింగ్ శాఖను తీసుకున్నారు. మేం నిజాయతీగా పనిచేస్తూ మైనింగ్ ఆదాయం పెంచాం. ఆదాయ పంపకాల్లో తేడాలు వచ్చి సొంత సోదరినే బయటకు పంపారు. సోదరుల వ్యాపారాలతో మంత్రి పొంగులేటికి ఎలాంటి సంబంధం లేదు"

## ఇందిరమ్మ ఇళ్ల కోసం ఏఐ టెక్నాలజీ

-మొదటిపేజీ తరువాయి

దానిని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం ఊరూరా ఓ కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీకి ఏఐ సాంకేతిక సహాయం చేస్తోంది. అనర్హులైన వారి పేర్లను ఇట్టే పసిగట్టేస్తుంది. ఈ విధంగా ప్రతి జిల్లాకు ఈ ఏఐని ఉపయోగిస్తున్నారు.

**కామారెడ్డిలో పరిస్థితి ఇలా :** కామారెడ్డి జిల్లాలో కొందరు వ్యక్తులు వారి పలుకుబడితో ఇళ్లు మంజూరు అయ్యేలా చేసుకుంటున్నారు. అయితే మొదట ఈ జిల్లాలో దాదాపు 675 మంది అనర్హులు ఉన్నట్లు ఏఐ ద్వారా తేలింది. అధికారులు వెంటనే వారి జాబితాను జిల్లాకు పంపించారు. జిల్లాలోని అధికారులు ఆ జాబితాను పరిశీలించి వారిలో 428 మంది లబ్ధిదారులు అనర్హులని తేల్చి నివేదిక ఇచ్చారు. మొత్తంగా చూసుకుంటే ఈ జిల్లాలో వంద మంది వరకు అనర్హులు ఉన్నట్లు సమాచారం. ఇప్పటివరకు మొత్తం 12,021 ఇళ్లు మంజురయ్యాయి. వాటిలో ముగ్గుపోసినవి 10,222 ఉన్నాయి. బేస్?మెంట్? స్థాయి వరకు నిర్మించిన ఇళ్లు 2868 ఉన్నాయి. రూఫ్?స్థాయి వరకు కట్టినని 1007 ఇళ్లు. 333 ఇళ్లు స్లాబుస్థాయి వరకు పూర్తయ్యాయి. ఇక మొత్తానికే నిర్మించిన ఇళ్లు 292.

**గతంలో లబ్ధి పొందినవారికి మళ్లీ ఇందిరమ్మ ఇళ్లు :** కేవలం ఇళ్లు లేని వారికోసమనే ఈ పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చింది. అయితే ఇల్లు, కారు, ఇతర వాహనాలు ఉన్నవారు కూడా ఈ పథకానికి దరఖాస్తు చేసుకున్నారు. నిజానికి గ్రామస్థాయిలోని అధికారులు అన్ని చెక్? చేసి అర్హులైన వారి వివరాలు మాత్రమే పంపించాలి. కానీ క్షేత్రస్థాయిలో వేరేలా జరిగింది. కొందరు కమీటీ సభ్యులు చూసిచూడనట్టుగా వ్యవహరించారు. దీంతో ఇల్లు, కారు, ఇతర వాహనాలు ఉన్నవారు కూడా జాబితాలో కలిసిపోయారు. ఇక ఇలాంటి బోగస్?లకు చెక్? పెట్టేందుకు ప్రభుత్వం బిల్లులు జారీ చేసేటప్పుడు ఏఐని వాడింది. దీని ద్వారా ప్రతి గ్రామాన్ని జల్లెడ పట్టారు. ఇప్పటి వరకు ఏఐ పట్టుకున్న వారికి కార్లు, ఇళ్లు ఉన్నట్లుగా రికార్డుల్లో ఉంది. అయితే దీంట్లో గత ఇందిరమ్మ పథకంలో లబ్ధి పొందినవారే మళ్లీ తీసుకున్నట్లు తేలింది.

**అనర్హులుగా తేలిన వారి మొర ఇదే**

ఏఐ సాంకేతికతను ఉపయోగించి ఇందిరమ్మ ఇళ్లకు అనర్హులని తేల్చి చెప్పిన వారి మొర వేరేలా ఉంది. బోగస్ లబ్ధిదారులుగా తేలినవారంతా పేదవాళ్లమనే అంటున్నారు. వారికి ప్రస్తుతం ఇల్లే లేదంటూ అధికారులు ముందు మొత్తుకుంటున్నారు. జీవనోపాధి కోసమని కొంతమంది వాహనాలను ఉపయోగిస్తున్నారు. అవి వారి సొంత వాహనాలుగా ఏఐ గుర్తించింది. అలాగే మరికొంతమందికి పాత ఇళ్లు వారి పేరిట రికార్డుల్లో ఉండడంతో ఏఐ పట్టుకుంటోంది. కొంతమంది ఇందిరమ్మ ఇళ్లకోసమని శిథిలావస్థలో ఉన్న వాటిని కూల్చివేశారు. వారికి అనుకున్నట్టుగానే ఇల్లు మంజురైంది. కానీ ఇక్కడే వచ్చింది అసలు సమస్య. ఏఐ వారికి గతంలోనే ఇళ్లు ఉన్నట్లు చూపిస్తుంది. ఈ సమస్యను పరిష్కరించటానికి క్షేత్రస్థాయిలో గమనించిన విషయాలను అధికారులు నివేదిక రూపంలో కలెక్టర్ ద్వారా రాష్ట్ర స్థాయికి పంపిస్తున్నారు. ఆ తర్వాత లబ్ధిదారులకు బిల్లులు చెల్లిస్తున్నారు.

## పొరపాటున ఏ తుగ్లక్ వచ్చినా అమరావతిని మార్చలేరు

-మొదటిపేజీ తరువాయి

సమాన దృష్టితో ముందుకు తీసుకెళ్తున్నామని చెప్పారు. మళ్లీ జగన్ మాయలో పడవద్దని ప్రజలకు సూచించారు. రాజధాని అమరావతి వల్ల ఎంతోమంది జీవితాలు మారాయని మంత్రి నారా లోకేశ్ అన్నారు. రాజధాని భూముల ధరలు పెరిగాయన్నారు. ప్రపంచమే ఆశ్చర్యపోయేలా రాజధాని నిర్మించాలని సీఎం చంద్రబాబు ఆకాంక్షించారని తెలిపారు. రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పించాలని కేంద్రాన్ని కోరే తీర్మానంపై చర్చ సందర్భంగా లోకేశ్ మాట్లాడారు. అభివృద్ధిలో ఒకప్పుడు అనంతపురం చివరి స్థానంలో ఉండేదని, కియా పరిశ్రమ వచ్చాక, అనంతపురం 5వ స్థానంలోకి వచ్చిందని గుర్తు చేశారు. హార్టికల్చర్ ద్వారా సీఎం చంద్రబాబు రాయలసీమను అభివృద్ధి చేశారని, ఉత్తరాంధ్రకు అనేక పరిశ్రమలను తీసుకొచ్చారని మంత్రి లోకేశ్ అన్నారు. ఎన్నికలకు ముందు రాజధానిగా అమరావతి ఉంటుందని జగన్ ప్రకటించారు. అయితే ఎన్నికల్లో 151 సీట్లు గెలిచిన తర్వాత, రాజధానిపై ప్లేటు ఫిరాయించారన్నారు. మూడు రాజధానులు అంటూ మూడు ముక్కలాట ఆడారని మంత్రి లోకేశ్ జగన్?పై మండిపడ్డారు. మూడు రాజధానుల బిల్లును సెలెక్ట్ కమిటీకి పంపినందుకు మమ్మల్ని దూషించారని, ఉత్తరాంధ్రకు జగన్ ఏమైనా చేశారా? అని లోకేశ్ ప్రశ్నించారు. జగన్ ఉండేందుకు ఒక ప్యాలెస్ కట్టుకున్నారని, అమరావతి రైతులకు అబద్ధం చెప్పినందుకు జగన్ క్షమాపణ చెప్పాలని మంత్రి నారా లోకేశ్ అన్నారు.


"అమరావతి కోసం రైతులు పోరాడారు. ఎప్పుడూ గడప దాటని మహిళలు కూడా పోరాడారు. రాజధానిలో తిరగాలంటే జగన్ పరదాలు కట్టుకుని తిరిగేవారు. తప్పు చేశానని జగన్?కు తెలుసు కాబట్టే, పరదాల చాటున తిరిగారు. ఆందోళన చేస్తున్న మహిళలను జుట్టుపట్టుకొని లాగారు. ఒకే రాష్ట్రం – ఒకే రాజధాని అభివృద్ధి వికేంద్రీకరణే మా విధానం. రైతుల పోరాటాలను కవరేజ్ చేస్తున్న ఈటీవీ విలేఖరి పై రేప్ కేసు పెట్టారు. అమరావతి రైతులకు అండగా నిలబడిన మమ్మల్ని దూషించారు. వైఎస్సార్సీపీ హయాంలో చంద్రబాబు పై దాడి చేసేందుకు కూడా యత్నించారు"

ఇప్పటికీ పారిశ్రామికవేత్తలు భయపడుతున్నారు: భూమిపై ఎవరూ శాశ్వతం కాదు. వ్యవస్థలే శాశ్వతం. చంద్రబాబు తర్వాత వచ్చిన సీఎంలందరూ హైదరాబాద్?ను అభివృద్ధి చేశారు. 2019లో వచ్చిన జగన్ మాత్రం రాష్ట్రాన్ని విధ్వంసం చేశారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు చాలా సంస్థలు భయపడుతున్నాయి. మళ్లీ జగన్ వస్తే పరిస్థితి ఏంటని పారిశ్రామిక వేత్తలు అడుగుతున్నారు. ఏపీకి ప్రస్తుతం 25 శాతం పెట్టుబడులు వస్తున్నాయి.



















# 105 మొబైల్ ఫోన్లు బాధితులకు తిరిగి అందజేత

**ఆదిలాబాద్ :** మొబైల్ ఫోన్ లేనిదే ఎలాంటి పని జరగని ఈ అధినాతన సమాజంలో మనకు అత్యంత విలువైనది, తక్కువ సమయంలో ఎక్కువ పని చేసే సాంకేతిక పరికరం మొబైల్ ఫోన్. మొబైల్ ఫోన్లో అన్ని వివరాలు, అన్ని జ్ఞాపకాలు, అన్ని లావాదేవీలకు సంబంధించిన అప్లికేషన్లు ఉంటాయి, సాధారణంగా ప్రజలు మొబైల్ ఫోన్లు పోగొట్టుకోవడం, దొంగలించబడటం జరుగుతుంది. పోగొట్టుకున్న వాటిని పొందాలంటే, బాధితులు వెంటనే వెబ్సైట్ లో లేదా దగ్గర్లో ఉన్న పోలీస్ స్టేషన్లో సంప్రదించాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలియజేశారు. ఆదిలాబాద్ జిల్లా నందు ఇలా పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను తిరిగి సంపాదించడం కోసం జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ప్రత్యేకంగా రికవరీ బృందాన్ని ఏర్పాటు చేశారని, ఇలా జిల్లా ఎస్పీ ఆదేశాలతో వీరు గత 30 రోజుల వ్యవధిలో దాదాపు వివిధ రాష్ట్రాల నుండి జిల్లాల నుండి బాధితులు పోగొట్టుకున్నటువంటి, దొంగలించబడిన టువంటి 105 మొబైల్ ఫోన్ లను తిరిగి రాబట్టడం జరిగింది. జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన మొదటి రోజు నుండి ఇప్పటివరకు ఒక సంవత్సర కాలంలో 1100 మొబైల్ ఫోన్లను తిరిగి రాబట్టడం జరిగింది. ఇలా ఇంత మొత్తంలో రాబట్టడం జిల్లా చరిత్రలోనే ప్రథమం, మొబైల్ ఫోన్లను పోగొట్టుకున్న బాధితులు దాదాపు మధ్యతరగతి కుటుంబీకులు, బీదవారు వారు ఎంతగానో కష్టపడి కొనుక్కున్న మొబైల్ ఫోన్ ను తిరిగి వారికి అందజేయాలని సదుద్దేశంతో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఈ బృందాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ముఖ్యంగా మొబైల్ ఫోన్ దొంగతనాలు జరిగే ప్రాంతాలు రైతు బజార్, రిమ్స్, రైల్వే స్టేషన్, బస్టాండ్, ఇళ్లలో దొంగతనాలు, బంధువులకు ఫోన్ చేస్తానంటూ ఫోన్ తస్కరించడం లాంటివి జరుగుతున్నాయని వాటి వల్ల అప్రమత్తంగా ఉండాలని జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. మొబైల్ ఫోన్లను తిరిగి ఇచ్చే క్రమంలో స్థానిక పోలీస్ హెడ్ క్వార్టర్స్ సమావేశం మందిరంలో ఆదిలాబాద్ జిల్లాలో మొబైల్ ఫోన్లను పోగొట్టుకున్న, చోరీకి గురైనటువంటి బాధితులకు 105 మొబైల్ ఫోన్లు (దాదాపు 15.8 లక్షల విలువ చేసే ) వివిధ ప్రాంతాల నుండి తెప్పించి బాధితులకు తిరిగి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను తిరిగి అందుకున్న బాధితులు సంతోషం వ్యక్తం చేస్తూ, జిల్లా ఎస్పీకి ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని ప్రతి నెల రోజుల లో పోగొట్టుకున్నటువంటి మొబైల్ ఫోన్లను తిరిగి రాబట్టి బాధితులకు అందజేయడం జరుగుతుందని హామీ ఇచ్చారు. బాధితులు మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్న వెంటనే దగ్గర్లో ఉన్న సంబంధిత పోలీస్ స్టేషన్ లో సంప్రదించాలని తెలిపారు. మొబైల్ ఫోన్ దుకాణాల యజమానులు, రిపేరింగ్ దుకాణాల యజమానులు, మొబైల్ ఫోను కొనే ముందు మొబైల్ ఫోన్ యజమాని అనుమతి సరైన పత్రాలు తీసుకోవాలి, దొంగ మొబైల్ ఫోన్లు కొన్న ఎడల వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. ముఖ్యంగా రాబట్టిన మొబైల్ ఫోన్లు ఉత్తర భారతదేశంలో ఉండటం వాటిని ప్రత్యేక బృందం ఆధ్వర్యంలో తిరిగి రాబట్టడం జరిగిందని తెలిపారు. మొబైల్ దొంగలను పట్టుకోవడానికి ప్రత్యేక బృందం ఏర్పాటు చేయడం జరిగిందని. దొంగలించిన పడిన మొబైల్ ఫోన్ల కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదిలాబాద్ డి.ఎస్.పి ఎల్ జీవన్ రెడ్డి, టూ టౌన్ ఇన్స్పెక్టర్ నాగరాజు, ప్రత్యేక బృందం సభ్యులు ఆర్ఎస్ఐ పి గోపి కృష్ణ, ఎం ఎ రియాస్, మజీద్, త్రిశూల్, అన్వేష్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## ఆర్టీసీ సమస్యలపై మంత్రి పొన్నం సమావేశం

**అదిలాబాద్, కరీంనగర్, ఖమ్మం ప్రజాప్రతినిధుల హాజరు**

**హైదరాబాద్ :** ఉమ్మడి జిల్లాల వారిగా ఆర్టీసీ సమస్యల పై మూడవ రోజు ఆదిలాబాద్, కరీంనగర్ , ఖమ్మం జిల్లాల ప్రజా ప్రతినిధుల ముఖాముఖి సమావేశం మంత్రి పొన్నం ప్రభాకర్ నిర్వహించారు ఉమ్మడి జిల్లాల వారిగా తమ నియోజకవర్గాల్లో కొత్త బస్సులు, కొత్త రూట్లు , బస్ స్టేషన్ ల అభివృద్ధి , బస్ ల హాల్టింగ్,బస్ డిపో ల అవసరాలు టాయిలెట్స్ నిర్మాణాల తదితర వాటిపై ముఖాముఖి సమావేశంలో ఎమ్మెల్యేలు వినతి పత్రాలు సమర్పించారు. మహా లక్ష్మి పథకం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణికుల సంఖ్య పెరుగుతుండడంతో నియోజకవర్గాల వారిగా కావాల్సిన మౌలిక సదుపాయాలు, కొత్త బస్సులు, బస్ స్టేషన్ ల అభివృద్ధి , కొత్త రూట్లు,బస్ డిపో ల అవసరాల పై మూడు రోజులుగా ఉమ్మడి జిల్లాల ప్రజా ప్రతినిధులతో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆర్టీసీ అధికారులతో కలిసి ముఖాముఖి సమావేశాలు జరుపుతున్నారు. . మూడవ రోజు అదిలాబాద్ , కరీంనగర్ , ఖమ్మం జిల్లా ప్రజా ప్రతినిధులతో అసెంబ్లీ కమిటీ హాల్ -1 లో సమావేశాన్ని ఏర్పాటు చేఆరు. ..చెన్నూరు నియోజకవర్గంలో బస్ స్టేషన్ అభివృద్ధి తో పాటు కొత్త రూట్ లలో బస్సులు నడిపించాలని మంత్రి వివేక్ వెంకట్ స్వామి సూచించారు. సింగరేణి ఏరియా లో కార్మికులకు ఇబ్బందులు లేకుండా గతంలో నడిచిన రూట్లతో పాటు అదనపు రూట్ లలో నడిపించాలని కోరారు. సమీక్షా సమావేశంలో కరీంనగర్ ఆదిలాబాద్ , ఖమ్మం ఎమ్మెల్యేలు ఆది శ్రీనివాస్, డా,, సంజయ్ కుమార్,కౌశిక్ రెడ్డి ,మేడిపల్లి సత్యం, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, విజయ రమణ రావు , వెడ్మా బొజ్జు,కోవా లక్ష్మి ,అనిల్ జాదవ్ , రామారావు పటేల్ ,పాల్వాయి హరీష్ బాబు ,పాయం వెంకటేశ్వర్లు ,రాందాస్ నాయక్ , జారే ఆది నారాయణ, కోరం కనకయ్య ,ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి, ఈడి లు , ఆర్ఎం లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## రాఘవ కన్ స్ట్రక్షన్స్ అన్ని ఫీజులు కట్టింది

**హైదరాబాద్ :** రాఘవ కన్ స్ట్రక్షన్స్ అన్ని ఫీజులు కట్టిందని రాష్ట్ర మైనింగ్ శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ స్పష్టత నిచ్చారు. శనివారం అయన అసెంబ్లీలో మాట్లాడుతూ రాఘవ కన్ స్ట్రక్షన్ డిసెంబర్ నాటికి పర్మిట్ ఫీజ్ 1 కోటి 22 లక్షల 25 వేల 446 రూపాయలు. సినరేజ్ ఫీజ్ 1 కోటి 52 లక్షలు 97 వేలు 825 రూపాయలు ఇప్పటికే కట్టింది. రాష్ట్ర ఖజానాకు ఆ కంపెనీ ద్వారా ఎక్కడా నష్టం కలగలేదు. కేంద్ర ప్రభుత్వం నుంచి ఎన్విరాన్మెంటల్ క్లియరెన్స్ కోసం మైనింగ్ సంస్థలు ఎదురు చూస్తుంటాయి. రాఘవ కన్ స్ట్రక్సన్స్ కూడా కేంద్ర అనుమతుల కోసం దరఖాస్తు చేసుకుంది. హరీశ్ రావు ఉద్యేశ పూర్వకంగా వ్యక్తిగత ఆరోపణలు చేస్తున్నారని మంత్రి ఆరోపించారు.

# బిజినెస్

## 2026-27 ప్రథమార్థంలో రూ.8.20 లక్షల కోట్ల ప్రభుత్వ రుణాలు



ఆదాయ లోటును భర్తీ చేసేందుకు 2026-27 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్-సెప్టెంబరులో డేటెడ్ సెక్యూరిటీల ద్వారా రూ.8 లక్షల కోట్లు సమీకరించాలని కేంద్ర ప్రభుత్వం యోచిస్తున్నట్లు ఆర్థిక శాఖ శుక్రవారం తెలిపింది. 2026-27 బడ్జెట్ అంచనాల ప్రకారం స్థూల మార్కెట్ రుణాలు రూ.17.20 లక్షల కోట్లుగా ఉండాలి. బడ్జెట్ సమర్పణ తర్వాత జీ-సెక్‌ల మార్పుల కారణంగా, స్థూల మార్కెట్ రుణాలు రూ.16.09 లక్షల కోట్లకు తగ్గాయి. ఈ రూ.16.09 లక్షల కోట్లలో రూ.8.20 లక్షల కోట్లను (51%) ప్రథమార్థంలో డేటెడ్ సెక్యూరిటీల జారీ ద్వారా సమీకరించనున్నారు. ఇందులో రూ.15,000 కోట్ల విలువైన సార్వభౌమ హరిత బాండ్లు కూడా ఉంటాయి. ద్రవ్యలోటును జీడీపీలో 4.3 శాతంగా ఉంచేందుకు, రూ.17.2 లక్షల కోట్ల రుణాలు తీసుకోనున్నట్లు బడ్జెట్‌లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. వాస్తవ గణాంకాల ప్రకారం.. 2026-27లో ద్రవ్యలోటు రూ.16.9 లక్షల కోట్లుగా ఉండొచ్చని అంచనా వేశారు. డేటెడ్ సెక్యూరిటీల ద్వారా, నికర మార్కెట్ రుణాలు రూ.11.7 లక్షల కోట్లుగా ఉండొచ్చని భావించారు. మిగిలిన నిధులు చిన్న మొత్తాల పొదుపు పథకాలు, ఇతర వనరుల నుంచి వస్తాయని అంచనా.

## భారత్‌లో నోకియా లేఆఫ్‌లు!



అంతర్జాతీయ పునర్నిర్మాణ పథకంలో భాగంగా, మనదేశంలోనూ కొందరు ఉద్యోగులకు లేఆఫ్ చేపట్టడానికి నోకియా సిద్ధమవుతోందని సమాచారం. 2026లో పునర్నిర్మాణ ప్రక్రియ చేపడతామని కంపెనీ గతేడాది నవంబరులో ప్రకటించింది. ఇందులో భాగంగా కంపెనీని నెట్‌వర్క్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, మొబైల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అనే రెండు విభాగాలుగా సరళీకరిస్తారు. మిగతా వ్యాపారాలన్నిటినీ పెట్టుబడుల ఉపసంహరణ లేదా సమీక్ష నిమిత్తం విడదీస్తారు. ప్రపంచవ్యాప్తంగా సంస్థకు 74,100 మంది ఉద్యోగులుండగా.. అందులో 20% వరకు కోతలుండొచ్చన్న అంచనాలున్నాయి. భారత్‌లోనూ అదే స్థాయిలో లేఆఫ్ చేయొచ్చని విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ ఆంగ్ల వార్తా సంస్థ ఒకటి పేర్కొంది. నోకియా ఇండియా కంట్రీ హెడ్‌గా ఉన్న తరుణ్ చాబ్రా నిష్క్రమణ నేపథ్యంలో, ఏప్రిల్ 1 నుంచి ఇండియా కంట్రీ బిజినెస్ లీడర్‌గా సమర్ మిత్తల్, ఇండియా కంట్రీ మేనేజర్‌గా విభా మెహ్రా నియమితులు కానున్నారని నోకియా సీఈఓ జస్టిన్ హోటర్డ్ ప్రకటించారు. మనదేశంలో నోకియా శాశ్వత ఉద్యోగుల సంఖ్య 2024లో 17,270 కాగా, గతేడాది 17,708కు పెరిగింది. ఈ ఏడాది మాత్రం ఉద్యోగ కోతలకు అవకాశం ఉందని అంచనా.

# కరిగిపోతున్న విదేశీ మారకం నిల్వలు



దేశ ఆర్థిక వ్యవస్థకు, అంతర్జాతీయ వాణిజ్య చెల్లింపులకు అత్యంత కీలకమైన విదేశీ మారక నిల్వలు అమాంతం కరిగిపోతున్నాయి. ఆర్‌బిఐ గణాంకాల ప్రకారం.. ఈ ఏడాది మార్చి 20తో ముగిసిన వారం రోజుల్లోనే ఏకంగా 11.413 బిలియన్ డాలర్ల (రూ.1 లక్ష కోట్ల పైగా) నిల్వలు కరిగిపోయి 698.346 బిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయి. ఇంతక్రితం వారంలోనూ 7.052 బిలియన్లు హరించుకుపోయి 709.759 బిలియన్లుగా నమోదయ్యాయి. ఫిబ్రవరి 27 నాటికి 728.498 బిలియన్ డాలర్లతో ఆల్‌టైం గరిష్టానికి చేరిన నిల్వలు పశ్చిమాసియాలోని యుద్ధంతో అమాంతం పడిపోతున్నాయి. కేవలం రెండు వారాల వ్యవధిలోనే దాదాపు 18 బిలియన్ డాలర్లకు పైగా నిల్వలు తగ్గిపోవడంతో దేశ దిగుమతి సామర్థ్యంపై, అంతర్జాతీయ మార్కెట్లో రూపాయి విలువపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపనుంది. ఊహించని రీతిలో వరుసగా పతనం కావడం ఆర్థిక నిపుణుల్లో తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. మారకం నిల్వల్లో ప్రధానమైన ఫారిన్ కరెన్సీ ఆస్తులు మార్చి 20తో ముగిసిన వారంలో 2.127 బిలియన్ డాలర్లు క్షీణించి 557.695 బిలియన్లుగా చోటు చేసుకున్నాయి. బంగారం నిల్వలు 13,495 బిలియన్ డాలర్లు తగ్గి 117.186 బిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయి. అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్) వద్ద ఉన్న స్పెషల్ డ్రాయింగ్ రైట్స్ 65 మిలియన్ డాలర్లు తగ్గి 18.632 బిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయి. ఐఎంఎఫ్ వద్ద భారత రిజర్వ్ స్థాయిలు మాత్రం 19 మిలియన్ డాలర్లు పెరిగి 4.833 బిలియన్ డాలర్లకు చేరింది. ఈ భారీ పతనానికి ప్రధానంగా బంగారు నిల్వల విలువలో వచ్చిన 13.495 బిలియన్ డాలర్ల భారీ కోత కారణమని రిజర్వ్ బ్యాంక్ గణాంకాలు చెబుతున్నాయి. ఒకవైపు పశ్చిమాసియాలో యుద్ధ మేఘాలు కమ్ముకోవడంతో చమురు ధరలు మండిపోతుంటే, మరోవైపు మన వద్ద ఉన్న నిల్వలు ఇలా వేగంగా తగ్గిపోవడం రూపాయి విలువను మరింత పాతాళానికి నెట్టే ప్రమాదం ఉంది. ఇప్పటికే డాలర్‌తో రూపాయి 95 చేరువలో ఆల్‌టైమ్ కనిష్టానికి పడిపోగా.. రూపాయిని కాపాడుకోవడానికి రిజర్వ్ బ్యాంక్ వద్ద ఉన్న అస్త్రాలు తగ్గిపోతున్నాయనే సంకేతాలు ఈ గణాంకాలు ఇస్తున్నాయి. విదేశీ మారకం నిల్వల క్షీణత పరిస్థితి కొనసాగితే దిగుమతుల వ్యయం పెరిగి, దేశంలో నిత్యావసరాల ధరలు సామాన్యుడికి అందనంత ఎత్తుకు చేరే అవకాశం ఉంది. విదేశీ నిల్వలలో వేగవంతమైన పతనం గనుక అదుపులోకి రాకపోతే రాబోయే రోజుల్లో భారత ఆర్థిక వ్యవస్థ తీవ్ర సవాళ్లను ఎదుర్కోవాల్సి వస్తుందని ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్నారు.

## రికార్డు స్థాయిలో రూపాయి పతనం



భారతీయ కరెన్సీ రూపాయి విలువ అంతకంతకూ పడిపోతూ ఆందోళన కలిగిస్తోంది. అంతర్జాతీయ మార్కెట్‌లో అమెరికన్ డాలర్ బలోపేతం కావడం, పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతల ప్రభావంతో రూపాయి విలువ చారిత్రక కనిష్టానికి పడిపోయింది. శుక్రవారం ట్రేడింగ్‌లో ఒక్కరోజే భారీగా క్షీణించి, ప్రస్తుతం డాలర్‌తో పోలిస్తే రూ.94.82 వద్దకు చేరుకుంది. గతకొన్ని రోజులుగా డాలర్‌తో పోలిస్తే 93-94 మధ్య ఊగిసలాడుతున్న రూపాయి, నేడు ఒక్కసారిగా 86 పైసల మేర పతనమై 94.82 స్థాయిని తాకింది. ఈ ఏడాది (2026) ప్రారంభం నుండి రూపాయి సుమారు 5 శాతం మేర క్షీణించడం గమనార్హం.ఇరాన్, అమెరికా మధ్య నెలకొన్న ఉద్రిక్తతల కారణంగా చమురు సరఫరాకు ఆటంకం కలుగుతుందనే భయం మార్కెట్లను వెంటాడుతోంది. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ క్రూడ్ ధర బ్యారెల్‌కు 110 డాలర్ల మార్కును దాటడం భారత్ లాంటి దిగుమతి దేశాల కరెన్సీపై ఒత్తిడి పెంచుతోంది. చమురు ధరలు పెరగడంతో మన దేశ దిగుమతి వ్యయం భారీగా పెరిగి, కరెన్సీ నిల్వలపై ప్రభావం చూపుతోంది. భారత స్టాక్ మార్కెట్ల నుండి విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు (ఈఎఐఐ) తమ నిధులను వెనక్కి తీసుకోవడం కూడా రూపాయి బలహీనపడటానికి కారణమైంది. రూపాయి విలువ పడిపోవడం వల్ల విదేశాల నుండి దిగుమతి చేసుకునే వస్తువుల ధరలు పెరగనున్నాయి. ముఖ్యంగా ఎలక్ట్రానిక్స్, ముడిచమురు, వంట నూనెల ధరలు పెరిగే అవకాశం ఉండటంతో ద్రవ్యోల్బణం పెరిగి సామాన్యుడిపై భారం పడే ప్రమాదం ఉంది.

## వాట్సప్‌లో డ్యూయల్ అకౌంట్ సదుపాయం

మెటాకు చెందిన మెసేజింగ్ ప్లాట్‌ఫామ్ వాట్సప్, పలు కొత్త ఫీచర్లను శుక్రవారం ప్రకటించింది. ఇకపై ఐఫోన్ వినియోగదారులు ఒక ఫోన్‌లో, ఒకేసారి రెండు వాట్సప్ ఖాతాలు నిర్వహించుకోవచ్చు. దీంతో పాటు ఫోటో ఎడిటింగ్, మెసేజ్ డ్రాఫ్టింగ్ కోసం కొత్త కృత్రిమ మేధ (ఏఐ) టూల్స్‌నూ సంస్థ తీసుకొచ్చింది. ఇప్పటివరకు ఆండ్రాయిడ్ మొబైల్ వినియోగదారులకే 'టూ అకౌంట్స్, వన్ ఫోన్' ఫీచర్ అందుబాటులో ఉండగా.. ఇప్పుడు ఐఓఎస్ ప్లాట్‌ఫాం పైనా అందుబాటులోకి రానుంది. వ్యక్తిగత, వృత్తిపర సంభాషణలను నిర్వహించడానికి వినియోగదారులు రెండు వేర్వేరు ఫోన్లు వినియోగించాల్సిన అవసరం ఇకపై ఉండదని వాట్సప్ తమ బ్లాగ్‌లో పేర్కొంది. యాప్ కింద భాగంలో కనిపించే ప్రొఫైల్ పిక్చర్ ద్వారా ప్రస్తుతం ఏ ఖాతా యాక్టివ్‌గా ఉందో వినియోగదారులు గుర్తించొచ్చు. జనరేటివ్ ఏఐ ట్రెండ్‌కు అనుగుణంగా, వాట్సప్ నేరుగా చాట్‌లలో 'మెటా ఏఐ'ను అనుసంధానిస్తోంది. వినియోగదారులు ఇకపై మెటా ఏఐ ఉపయోగించి ఫోటోలను టచ్-అప్ చేయడం, అనవసరమైన అంశాలను తొలగించడం, బ్యాక్‌గ్రౌండ్ మార్చడం లేదా ఫోటో పంపే ముందు వివిధ స్టైల్స్ వాడటం వంటివి చేయొచ్చు. సంభాషణ సందర్భాన్ని బట్టి సమాధానాలను 'ఏఐ రైటింగ్ హెల్ప్' ఫీచర్ సూచిస్తుంది. ఏఐ టూల్స్ వల్ల భద్రతాపరమైన ఆందోళనలు తలెత్తవని, వినియోగదారుల చాట్‌లు పూర్తి 'ప్రైవేట్'గా ఉంటాయని వాట్సప్ స్పష్టం చేసింది. మెటా ఏఐ కొత్త ఫీచర్లు వినియోగదారులందరికీ వెంటనే అందుబాటులోకి రాకపోవచ్చని కంపెనీ తెలిపింది.

# స్పోర్ట్స్

# పడిక్కల్ ఊచకోత.. ఆరంభ పోరులో సన్‌రైజర్స్ ఓటమి!



ఐపీఎల్ ఆరంభ మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు ఓటమి తప్పలేదు. భారీ స్కోర్ల మ్యాచ్‌లో దేవ్‌దత్ పడిక్కల్(61), విరాట్ కోహ్లీ(69 నాటౌట్)ల మెరుపులతో ఆర్సీబీ జయకేతనం ఎగురవేసింది. హైదరాబాద్ నిర్దేశించిన 202పరుగుల ఛేదనలో ఆరంభంలో ఫిలిప్ సాల్ట్(8) ఔటైనా.. ఇంప్యాక్ట్ ప్లేయర్ పడిక్కల్ సునామీలా విరుచుకుపడ్డాడు. రజత్ పాటిదార్(31) ధనాధన్ ఆటకు కోహ్లీ క్లాస్ ఇన్నింగ్స్ తోడవ్వగా ఆర్సీబీ అలవోకగా 6 వికెట్ల తేడాతో గెలుపొందింది. పంతొమ్మిదో సీజన్ ఆరంభ మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ పంజా విసిరింది. డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగిన ఆర్సీబీ భారీ లక్ష్యాన్ని ఉఫ్‌మనిపించింది. కొండంత ఛేదనలో దేవ్‌దత్ పడిక్కల్(61) ఊచకోతకు విరాట్ కోహ్లీ(69 నాటౌట్) క్లాస్ బ్యాటింగ్ తోడవ్వగా సన్‌రైజర్స్ బౌలర్లు బేజారయ్యారు. చిన్నస్వామి స్టేడియంలో పడిక్కల్, కోహ్లీ మెరుపులతో లక్ష్యం కరుగుతూ పోయింది. మూడో వికెట్‌కు పడిక్కల్‌తో 28 బంతుల్లోనే యాభై రన్స్ పిండుకున్న విఆరాట్ ఆ తర్వాత రజత్ పాటిదార్(31)తో కీలక భాగస్వామ్యం నెలకొల్పాడు. మలింగ ఓవర్లో దూబే క్యాచ్‌తో పటిదార్ ఔటవ్వగా.. ఆ తర్వాతి బంతికే జితేశ్ శర్మ(0) సైతం వెనుదిరిగాడు. అయినా కోహ్లీ ఉండడంతో ఆర్సీబీ జట్టు కూల్‌గా ఉంది. హర్షల్ పటేల్ ఓవర్లో సిక్సర్, ఫోర్, ఫోర్ బాదిన కోహ్లీ జట్టును గెలిపించాడు. 15.4 ఓవర్లలోనే లక్ష్యాన్ని అందుకున్న బెంగళూరు అదిరే బోణీ కొట్టింది. బౌలర్ల వైఫల్యంతో కెప్టెన్‌గా తొలి మ్యాచ్‌లోనే ఇషాన్ ఓటమిని ఎదుర్కొన్నాడు.

### ఇషాన్, అనికేత్ దంచేయగా

పంతొమ్మిదో సీజన్ ఆరంభ పోరులో టాస్ ఓడిన సన్‌రైజర్స్ హైదరాబాద్ ఆదిలో తడబడినా కోలుకుంది. టాపార్డర్ విఫలమైన చోట ఇషాన్ కిషన్(80 :38 బంతుల్లో 8 ఫోర్లు, 5 సిక్సర్లు) కెప్టెన్ ఇన్నింగ్స్‌తో చెలరేగాడు. హెన్రిచ్ క్లాసెన్(31) జతగా 97 పరుగుల కీలక భాగస్వామ్యం నెలకొల్పిన ఇషాన్ భారీ స్కోర్‌కు బాటలు వేశాడు. అనంతరం అనికేత్ వర్మ(43: 18 బంతుల్లో 3 ఫోర్లు, 4 సిక్సర్లు) నేనున్నాగా అంటూ తనమార్క్ విధ్వంసంతో ఆర్సీబీ బౌలర్లకు చుక్కలు చూపించాడు. ఇషాన్, అనికేత్ మెరుపులతో ఆరెంజ్ ఆర్మీ ప్రత్యర్థికి 202 పరుగుల భారీ లక్ష్యాన్ని నిర్దేశించింది.

## ఇంగ్లండ్ క్రికెట్‌కు భారీ దెబ్బ



ఇంగ్లండ్ క్రికెట్‌కు భారీ దెబ్బ తగిలింది. ఆ దేశ టెస్ట్ జట్టు కెప్టెన్ బెన్ స్టోక్స్ కొంతకాలం? ప్రొఫెషనల్ క్రికెట్‌కు దూరంగా ఉండనున్నాడు. త్వరలో ప్రారంభం కానున్న కౌంటీ సీజన్‌కు ముందు ఈ వార్త వెలువడింది. స్టోక్స్ కౌంటీ జట్టు (దర్హమ్) కోచ్ ర్యాన్ క్యాంప్‌బెల్ ఈ విషయాన్ని వెల్లడించాడు. అతని మాటల్లో.. స్టోక్స్ త్వరలో ప్రారంభం కానున్న కౌంటీ సీజన్‌కు అందుబాటులో ఉండాల్సింది. కానీ వైద్యులు అతనికి అనుమతి ఇవ్వలేదు. జూన్‌లో న్యూజిలాండ్‌తో జరిగే టెస్ట్ సిరీస్‌కు కూడా అతను అందుబాటులో ఉండవపోవచ్చు. క్యాంప్‌బెల్ ఇచ్చిన ఈ సమాచారం మేరకు స్టోక్స్ సమీప భవిష్యత్తులో క్రికెట్ ఆడటం కష్టమేనని స్పష్టమవుతుంది. స్టోక్స్ ఇటీవల నెట్స్‌లో ప్రాక్టీస్ చేస్తున్నప్పుడు బంతి ముఖానికి తగిలి తీవ్రంగా గాయపడ్డాడు. దీని వల్ల అతని ముఖానికి శస్త్రచికిత్స కూడా జరిగింది. గాయమైన ముఖంతో స్టోక్స్ పెట్టిన పోస్ట్ సోషల్‌మీడియాలో వైరలైంది. స్టోక్స్ చివరిగా జనవరి 8న సిడ్నీలో జరిగిన యాషెస్ టెస్ట్‌లో ఆడాడు. ఆ మ్యాచ్‌కు ముందు కూడా అతను గాయపడ్డాడు. వరుస గాయాలు అతని కెరీర్‌ను సందిగ్ధంలో పడేశాయి. స్టోక్స్ వ్యక్తిగతంగా, నాయకుడిగా విఫలం కావడంతో ఇంగ్లండ్ ఇటీవలి యాషెస్ సిరీస్‌ను 1-4తో కోల్పోయింది. ఈ దారుణ పరాభవం తర్వాత కూడా ఇంగ్లండ్ క్రికెట్ బోర్డు స్టోక్స్‌ను టెస్ట్ కెప్టెన్‌గా కొనసాగించాలని నిర్ణయించుకుంది. అయితే, తాజా గాయం స్టోక్స్ కెరీర్‌ను ప్రశ్నార్థకంగా మర్చేసింది. ఆటకు దూరంగా ఉన్నా, స్టోక్స్ ఇంగ్లండ్ క్రికెట్‌కు తన వంతు సహకారం అందిస్తూనే ఉన్నాడు. ఇంగ్లండ్ లయన్స్ జట్టుకు అతను కోచ్‌గా సేవలందిస్తున్నాడు.

## ఐపీఎల్ మ్యాచ్‌లపై నిషేధం ఎత్తేసిన బంగ్లాదేశ్.. తీపి కబురుకు కారణమిదే..!



ఇండియన్ ప్రీమియర్ లీగ్ సందడికి తెరలేవనున్న వేళ బంగ్లాదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. తమదేశంలోని క్రికెట్ అభిమానులకు తీపి కబురు చెబుతూ.. ఐపీఎల్ మ్యాచ్‌లపై నిషేధాన్ని ఎత్తేసింది. భారతదేశంతో దౌత్య సంబంధాలు పునరుద్ధరణలో భాగంగా బంగ్లాదేశ్ కొత్త సర్కార్ ఐపీఎల్ మ్యాచ్‌ల ప్రసారాలకు ఆమోద ముద్ర వేసింది. ఈ విషయాన్ని శనివారం సమాచార, బ్రాడ్‌కాస్టింగ్ మంత్రి జహీర్ ఉద్దీన్ స్వప్నన్ వెల్లడించారు. భారత్‌తో క్రికెట్ సంబంధాల పునరుద్ధరణకు నిరీక్షిస్తున్న బంగ్లాదేశ్ ప్రభుత్వం ఆ దిశగా తొలి అడుగు వేసింది. రెహమాన్ తారీఖ్ సారథ్యంలోని కొత్త సర్కార్ ఐపీఎల్ ప్రసారాలపై విధించిన నిషేధాన్ని ఎత్తివేసింది. ఆ దేశ సమాచార శాఖ మంత్రి జహీర్ ఉద్దీన్ స్వప్నన్ ఈ విషయాన్ని అధికారంగా ప్రకటించారు. 'ఐపీఎల్ మ్యాచ్‌లను ప్రసారం చేయాలని ఏ ఒక్క టీవీ ఛానెల్ యాజమాన్యం మాకు దరఖాస్తు ఇవ్వలేదు. రాజకీయాలతో క్రికెట్‌ను ముడిపెట్టడం మాకు నచ్చదు. ఐపీఎల్ మ్యాచ్‌ల ప్రసారం అంశాన్ని మేము వాణిజ్య కోణంలో చూస్తున్నాం. ఏ ఛానెల్ వారైనా ఐపీఎల్ మ్యాచ్‌ల ప్రసారాల అనుమతి కోరితే.. మేము అంగీకరిస్తాం. మేము ఎవరినీ ఐపీఎల్ ప్రసారం చేయకుండా అడ్డుకోం. స్టార్ స్పోర్ట్స్ సంస్థ ప్రసారం చేయాలనుకుంటే వారికి అభ్యంతరం చెప్పం. అలాగనీ కచ్చితంగా ఐపీఎల్ మ్యాచ్‌లను టెలికాస్ట్ చేయాలని మేము ఎవరినీ బలవంతం చేయం' అని మీడియా సమావేశంలో జహీర్ ఉద్దీన్ వెల్లడించారు.



# పెళ్లి తర్వాత కూడా తగ్గని జోరు... పాన్ ఇండియా రాణిగా రష్మిక హవా!

నేషనల్ క్రష్ రష్మిక మంధాన ప్రస్తుతం తన కెరీర్‌లో అగ్రస్థానంలో కొనసాగుతోంది. వ్యక్తిగత జీవితంపై ఎన్ని ఊహాగానాలు వచ్చినా, సినిమాల విషయంలో మాత్రం ఆమె ఎక్కడా తగ్గే ప్రసక్తే లేదని తన వరుస ప్రాజెక్టులతో క్లారిటీ ఇస్తుంది. సాధారణంగా హీరోయిన్లు పెళ్లి తర్వాత కెరీర్ వేగం తగ్గించుకుంటారు. కానీ రష్మిక మాత్రం అందుకు పూర్తి భిన్నంగా ముందుకు దూసుకెళ్తోంది. ప్రస్తుతం రష్మిక చేతిలో ఉన్న ప్రాజెక్టులు చూస్తే, రాబోయే రెండేళ్లు బాక్సాఫీస్ వద్ద ఆమె ఆధిపత్యం కొనసాగడం ఖాయంగా కనిపిస్తోంది. ముఖ్యంగా పాన్ ఇండియా స్థాయిలో ఆమె క్రేజ్ గణనీయంగా పెరిగింది. ఇప్పటికే పుష్ప3లో శ్రీవల్లి పాత్రతో మళ్లీ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది. సుకుమార్ దర్శకత్వంలో, అల్లు అర్జున్ హీరోగా తెరకెక్కుతున్న ఈ సినిమా మీద భారీ అంచనాలు నెలకొన్నాయి. అంతేకాదు, అల్లు అర్జున్- అట్లీ కాంబినేషన్‌లో రూపొందనున్న భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో కూడా రష్మిక పేరు వినిపిస్తోంది. ఈ ప్రాజెక్ట్ కన్ఫర్మ్ అయితే ఐకాన్ స్టార్‌తో ఆమెకు హ్యాట్రిక్ మూవీ అవుతుంది. టాలీవుడ్‌తో పాటు బాలీవుడ్‌లో కూడా రష్మిక జోరు తగ్గడం లేదు. యానిమల్ సినిమాతో సంచలన విజయాన్ని అందుకున్న ఆమె, దాని సీక్వెల్ యానిమల్ పార్క్‌లో మరోసారి గీతాంజలి పాత్రలో కనిపించనుంది. ఇందులో రణ్‌బీర్ కపూర్‌తో కలిసి ఆమె నటనపై అభిమానులు భారీ అంచనాలు పెట్టుకున్నారు. ఇక 'కాక్టెయిల్ 2' వంటి ప్రాజెక్టులతో హిందీ ప్రేక్షకులను మరోసారి అలరించేందుకు సిద్ధమవుతోంది. గ్లామర్ పాత్రలకు మాత్రమే పరిమితం కాకుండా, రష్మిక ఇప్పుడు విభిన్న కథలతో ముందుకు వస్తోంది. 'మైసా', 'రణబాలి' వంటి చిత్రాల్లో కొత్త తరహా పాత్రలతో తన నటనలోని మరో కోణాన్ని చూపించనుంది. ప్రత్యేకంగా 'రణబాలి'లో విజయ్ దేవరకొండతో కలిసి నటించబోతుండటం అభిమానుల్లో ఆసక్తిని పెంచుతోంది. ఈ జోడీ మళ్లీ తెరపై కనిపించబోతుండటంతో ఈ ప్రాజెక్ట్‌కు ప్రత్యేక క్రేజ్ ఏర్పడింది. పెళ్లి తర్వాత కెరీర్ స్లో అవుతుందని అనుకునే ట్రెండ్‌ను రష్మిక పూర్తిగా మార్చేస్తోంది. భారీ సినిమాలు, పాన్ ఇండియా ప్రాజెక్టులు, విభిన్న పాత్రలు కలిసి ఆమెను ఇండియన్ సినిమా టాప్ హీరోయిన్‌గా నిలబెడుతున్నాయి. ఏది ఏమైన , స్టార్‌డమ్ తగ్గకుండా, మరింత ఎత్తుకు తీసుకెళ్లే దిశగా రష్మిక ముందుకు సాగుతోంది. రాబోయే కాలంలో బాక్సాఫీస్‌ను షేక్ చేసే సినిమాలతో ఆమె పేరు మరింత మోగడం ఖాయంగా కనిపిస్తోంది



# బెల్లంకొండ సాయి శ్రీనివాస్ పెళ్లి తేదీ ఖరారు

టాలీవుడ్‌లో ఇప్పుడు పెళ్లిళ్ల సీజన్ నడుస్తోంది. యంగ్ హీరోలు వరుసగా బ్యాచిలర్ లైఫ్‌కు గుడ్ బై చెప్పేస్తూ ప్రేమించిన వారితో ఏడడుగులు వేస్తున్నారు. ఇటీవల విజయ్, దేవరకొండ, రష్మిక ప్రేమ పెళ్లి చేసుకున్న విషయం తెలిసిందే. అలాగే అల్లు శిరీష్ కూడా తన ప్రియురాలు నయనిక పెద్దల సమక్షంలో ఒక్కటయ్యారు. ఇక ఇప్పుడు బెల్లంకొండ సాయి శ్రీనివాస్ తన ప్రియురాలు కావ్యను త్వరలోనే పెళ్లాడబోతున్నట్లు వార్తలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. ఇటీవల ఆయన కావ్యను సోషల్ మీడియాలో పరిచయం చేయడంతో అది నిశ్చితార్థం అని అందరూ భావించారు. కానీ, అది కేవలం పరిచయం మాత్రమేనని, అసలైన వేడుకలు ఇప్పుడే మొదలవ్వబోతున్నాయని క్లారిటీ ఇచ్చారు. తాజా సమాచారం ప్రకారం, బెల్లంకొండ సాయి శ్రీనివాస్ – కావ్యల నిశ్చితార్థం ఏప్రిల్ 5న ఘనంగా జరగనుంది. ఆ వెంటనే ఏప్రిల్ 29న వీరిద్దరూ వివాహ బంధంతో ఒక్కటి కాబోతున్నారని టాక్. అయితే, టాలీవుడ్ సెలబ్రిటీలందరూ విదేశాల్లో డెస్టినేషన్ వెడ్డింగ్స్ అంటూ హంగామా చేస్తుంటే, సాయి శ్రీనివాస్ మాత్రం అందుకు భిన్నంగా తిరుపతిలో చాలా సింపుల్‌గా పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకోవడం విశేషం. కేవలం కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితుల సమక్షంలో ఈ వేడుక జరగనున్నట్లు తెలుస్తోంది. ఇక తిరుపతిలో పెళ్లి ముగిసిన తర్వాత, మే 1న హైదరాబాద్‌లో టాలీవుడ్ సినీ ప్రముఖుల కోసం ఒక భారీ రిసెప్షన్‌ను ఏర్పాటు చేయనున్నారు. సినీ ఇండస్ట్రీలోని పెద్దలందరినీ ఈ వేడుకకు ఆహ్వానించనున్నారట. నిన్న మొన్నటి వరకు విజయ్ దేవరకొండ, అల్లు శిరీష్ పెళ్లిళ్ల ముచ్చట్లతో బిజీగా ఉన్న నెటిజన్లు, ఇప్పుడు సాయి శ్రీనివాస్ పెళ్లి వార్త విని "ఇదేం సడెన్ ట్విస్ట్ సామీ!" అంటూ కామెంట్స్ చేస్తున్నారు. ఏదేమైనా బెల్లంకొండ వారసుడు కూడా ఒక ఇంటివాడు కాబోతుండటంతో బెల్లంకొండ అభిమానులు శుభాకాంక్షలు తెలుపుతున్నారు.




# ఓటీటీలోకి రాబోతున్న సుహాస్ 'హే బల్వంత్'

కలర్ ఫొటో, రైటర్ పద్మభూషణ్ వంటి చిత్రాలతో తన నటనకు మంచి మార్కులు కొట్టేసిన సుహాస్, ఇటీవల 'హే బలవంత్' చిత్రంతో థియేటర్లలో సందడి చేశారు. ఫిబ్రవరి 20న విడుదలైన ఈ సినిమా ప్రేక్షకులను కడుపుబ్బ నవ్వించడమే కాకుండా, విమర్శకుల ప్రశంసలు కూడా అందుకుంది. ఇప్పుడు ఈ మూవీ డిజిటల్ ప్రియులను అలరించేందుకు సిద్ధమైంది. ప్రముఖ ఓటీటీ సంస్థ జీ5 ఈ సినిమా డిజిటల్ హక్కులను దక్కించుకుంది. థియేటర్లలో మిస్ అయిన వారందరి కోసం జీ5 ఒక క్రేజీ అప్‌డేట్ ఇచ్చింది. మార్చి 31 నుండి 'హే బలవంత్' సినిమాను స్ట్రీమింగ్ చేయబోతున్నట్లు అధికారికంగా ప్రకటించింది. కేవలం తెలుగులోనే కాకుండా తమిళం, కన్నడ, మలయాళ భాషల్లో కూడా ఈ చిత్రం అందుబాటులో ఉండనుంది. సుహాస్ నటనకు తోడు శివాని నాగరం అందం, అభినయం ఈ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. ఈ సినిమాలో సీనియర్ నటుడు నరేష్, కమెడియన్ సుదర్శన్ కీలక పాత్రలు పోషించారు. కథ అంతా చాలా సహజంగా, కామెడీ ప్రధానంగా సాగడంతో ఫ్యామిలీ ఆడియన్స్ ఈ సినిమాపై ఆసక్తి చూపిస్తున్నారు. సమ్మర్ హాలిడేస్ మొదలవుతున్న క్రమంలో, ఇంటిల్లి పాదీ కలిసి నవ్వుకోవడానికి ఇదొక మంచి ఆప్షన్ అని చెప్పొచ్చు. థియేటర్లలో కంటే ఓటీటీలో సుహాస్ సినిమాలకు మంచి ఆదరణ లభిస్తుంది, కాబట్టి 'హే బలవంత్' కూడా డిజిటల్ ప్లాట్‌ఫామ్ పై రికార్డులు క్రియేట్ చేసే అవకాశం ఉంది.